JEE ADVANCED 2024
4,187+
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
JEE ADVANCED 2024
టాప్ 500 లోపు 122 ర్యాంకులు
టాప్ 1000 లోపు 203 ర్యాంకులు

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 161 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె. ఉ. 6.28; దుర్ముహూర్తం: మ. 12.40-1.32, మ. 3.16-4.09; అమృతఘడియలు: మ. 2.54-4.36; రాహుకాలం: ఉ. 7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | శ్రీకాకుళం

Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

JEE ADVANCED 2024 ఫలితాలు

Infinity Learn



ALL INDIA 1 RANK
RAGHAV SHARMA
H.T. NO: 242053073*

శ్రీచైతన్య విద్యార్థులమైన మేము...
పటిష్ఠమైన ప్రోగ్రాములతో... IITలో సాధించిన ఈ బెస్ట్ ర్యాంకులతో మా తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయిలో ఉంటామని ప్రమాణం చేస్తున్నాం

ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 10 లోపు 5 ర్యాంకులు

ALL INDIA OPEN CATEGORY RANK 4 — 337/360 MARKS
RHYTHM KEDIA
H.T. No: 247025176*

పరీక్షా విధానంపై పట్టు వచ్చింది

నేను IIT-JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీకెండ్ టెస్టులు, యూనిట్ టెస్టులు, గ్రాండ్ టెస్టుల ద్వారా చాలా ప్రశ్నల అధ్యయనం చేయడమే కాకుండా అధ్యాపకుల ప్రోత్సాహమే నన్ను విజేతగా నిలిపాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 6 — 334/360 MARKS
PUTTI KUSHAL KUMAR
H.T. No: 246150349

రివిజన్ ప్రోగ్రామ్‌తో నేను ఎంతో నేర్చుకున్నాను

నేను IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 6వ ర్యాంక్ సాధించి, నా తల్లిదండ్రుల కలలను సాకారం చేశాను. IIT లక్ష్యంగా రూపొందించిన ప్రోగ్రామ్స్ వల్లనే నేను నా IIT లక్ష్యాన్ని ఈజీగా సాధించాను. IPL Super 60 ప్రోగ్రామ్ లోని 2 గంటల బోధన, 9 నెలల రివిజన్ ప్రోగ్రామ్ లోని పార్టు టెస్టులు, గ్రాండ్ టెస్టులు, వీక్లీ అసైన్మెంట్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 7 — 333/360 MARKS
RAJDEEP MISHRA
H.T. No: 241016176*

ప్రశ్నాపత్రాల స్టాండర్డ్ నన్ను ఎప్పుడూ ఎలర్ట్ చేసింది

నాకు IIT-JEEలో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య ప్రోగ్రాములు, స్టడీమెటీరియల్స్, రెగ్యులర్ గ్రాండ్ టెస్టు, Indepth Micro Analysis వల్లనే ఈ విజయం సాధ్యమయింది. గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ డౌట్ క్లియరింగ్ సెషన్లు, సబ్జెక్ట్ వారీగా, కాన్సెప్ట్ బలోపేతం చేసే సెషన్లు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శ్రీచైతన్య బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 9 — 329/360 MARKS
DHRUVIN HEMANT DOSHI
H.T. No: 241106162

నాకున్న ఒత్తిడిని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచారు

IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 9వ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. శ్రీచైతన్య ఒత్తిడిలేని శిక్షణ, పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక, స్టడి మెటీరియల్ వల్లనే నేను ఐఐటి క్రాక్ చేశాను. కేర్, మోటివేషన్, హైజీనిక్ ఫుడ్ తో ఇంటిని మరిపించే హాస్టల్ ఎన్విరాన్మెంట్ కారణంగా మాకు చదువుపై ఫోకస్ పెరిగింది. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచిన శ్రీచైతన్య విద్యాసంస్థ మేలు ఎప్పటికి మరచిపోలేను.

ALL INDIA OPEN CATEGORY RANK 10 — 329/360 MARKS
A S S D B SIDHVIK SUHAS
H.T. No: 246119101

ఎగ్జామ్ ఎనాలసిస్ నా తప్పులను తెలిసేలా చేసింది

నేను IIT-JEE 2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ సాధించగలిగానంటే ఇందుకు ప్రధాన కారణమైన శ్రీచైతన్య IPL, Super 60 ప్రోగ్రామ్స్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానము, ఎర్రర్ అనాలసిస్ తో పాటు అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధతో సందేహాలు నివృత్తి చేయడం, మేనేజ్మెంట్ స్నేహ పూర్వక ప్రోత్సాహంతో నా ఆశయానికి వెన్నుదన్నుగా నిలిచిన శ్రీచైతన్యకి కృతజ్ఞతలు.

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100లోపు 30 ర్యాంకులు

Rank	Name	H.T. No
12	RAGHAV SHARMA	242053073*
14	VEDANT SAINI	247004173
16	BISMIT SAHOO	242072080*
28	SHEKHAR JHA	242031290*
31	ISHAAN GUPTA	242014288*
34	N SIDDHARTH REDDY	246053446
38	AKSHAR ZALA	241019087*
43	KESHAV SINGHAL	242027289*
55	SATIVADA JYOTHIRADITYA	246022079
57	AADITYA KUMAR	242067130*
68	MAYANK JAIN	247004363
71	P V S D SAI MOHITH	246008172
74	HIMANSHU THALOR	242050438*
77	MOHAMMAD EMAAD ARIF	242054030*
83	AMAAN KHAN	242026030*
85	BIBASWAN BISWAS	245058146*
88	FENIL MAYANK PATEL	241006043*
91	AMAR SINHA	242057008*
93	HARDIK AGGARWAL	247007101*
94	G N NIRMALKUMAR	241110162*
95	UJJWAL SINGH	242050207*
96	ANIKET KUMAR	243035068
97	M E VENKATA PARTHIV	246162250
99	TANAY CHETAN KAKLIYA	242057318*
100	T V S SAI NAGA BHUSHAN	246016038

ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 100 లోపు 30 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 500 లోపు 122 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 1000 లోపు 203 ర్యాంకులు
ఆలిండియా ఆల్ క్యాటగిరి 100 లోపు 146 ర్యాంకులు
ఆలిండియా ఆల్ క్యాటగిరి 1000 లోపు 721 ర్యాంకులు



4,187+
JEE ADVANCED - 2024లో
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

JEE MAIN | JEE ADVANCED
LONGTERM 2025
అడ్మిషన్లు జరుగుచున్నవి

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net
SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

39 Years of Excellence

Infinity Learn BY SRI CHAITANYA

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య ఉత్తరాంధ్ర విద్యార్థుల విశ్వరూపం

(వైజాగ్, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లా బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

- 1 RANK — BIBASWAN BISWAS* H.T. NO: 245058146 (SC)
- ఆలిండియా 3 RANK — SATIVADA JYOTHIRADITYA H.T. NO: 246022079 (OBC)
- ఆలిండియా 4 RANK — VASANTA SRIRAJ H.T. NO: 246162238 (ST)
- ఆలిండియా 5 RANK — HIMANSHU THALOR* H.T. NO: 242050438 (OBC)
- ఆలిండియా 6 RANK — RAJDEEP MISHRA* H.T. NO: 241016176
- ఆలిండియా 8 RANK — P V S D SAI MOHITH H.T. NO: 246008172 (EWS)
- ఆలిండియా 9 RANK — M E VENKATA PARTHIV H.T. NO: 246162250 (EWS)
- ఆలిండియా 10 RANK — A S S D B SIDHVIK SUHAS H.T. NO: 246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

106 RANK ADITYA ADHANA; 112 RANK CHELLURI CHAKRADHAR; 120 RANK VAIDIK; 122 RANK POTTA NISWANTH; 123 RANK SREEKANTH M; 124 RANK AYUSH GANGAL; 125 RANK MANOJ SOHAN GAJULA; 135 RANK ANVESH SUBHAM PRADHAN; 142 RANK MEDIKONDURI AARYAN SRIRAM; 145 RANK KRISHNA AGRAWAL; 149 RANK VISHARAD SRIVASTAVA

150 RANK AKASH KUMAR; 152 RANK ARYAN GUPTA; 154 RANK BATCHU ADWAITH; 156 RANK AARUSH; 160 RANK ARCHIT RAHUL PATIL; 164 RANK ABHINAV V; 165 RANK MARADANA SAI SIVA LOCHAN; 167 RANK DORISALA SRINIVASA REDDY; 169 RANK KASAVAJJALA SAI SHREYAS; 172 RANK P NIKHIL CHANDRA; 175 RANK PALAGIRI SATHISH REDDY

178 RANK KRISH JAIN; 180 RANK SOHAM DANGE; 181 RANK YALAMARTHI SATYA SRI NEELESH; 183 RANK GADE V S S R K TEJAS REDDY; 185 RANK REDDI ANIL; 192 RANK MAVURU JASWITH; 204 RANK GUNTAKANTI SAI GOUTHAM; 206 RANK INAPAKURTI RAJESH; 207 RANK AIKLAVYAVEER SINGH RANA; 210 RANK GAUTHAM TATHANDA; 213 RANK T SAI DHEERAJ

214 RANK AKARSH RAJ SAHAY; 215 RANK YENDIKATLA TAGORE RAVINDRA SREE; 219 RANK SHREYAS ASTHANA; 223 RANK GURRAM HARI CHAITANYA; 224 RANK ARMAN SINGHAL; 227 RANK KUMARAKALVA PRABHAKAR REDDY; 228 RANK RACHIT AHUJA; 233 RANK KONDREDDY SAI HANEESH REDDY; 235 RANK MUDDA MANIKANTA PRUTHVI RAJ; 238 RANK JULAPELLY HANIKAR RAO; 242 RANK AVTANSH GARGYA

244 RANK SIDDU CHANDRA TEJA; 248 RANK INESH AGGARWAL; 249 RANK SALLURI VIVEK; 252 RANK GOLLA LEKHA HARSHAA; 253 RANK DESU G V N S ARYA CHARAN; 259 RANK PALAKSH GOYAL; 260 RANK DIVYAANSH PANKAJ NARKHEDE; 264 RANK ARNAV GARG; 274 RANK KODALI RAMANA GOPAL; 275 RANK SIDDHANT AGRAWAL; 283 RANK DHRUV GAUD

297 RANK SHREYAS BALLATIGI; 299 RANK ADITHYA A; 304 RANK SHUBHRADEEP PAUL; 308 RANK KUNTIMADDI HARI HARA TEJA; 311 RANK MD KHAJA GHOUSE MOHIUDDIN; 318 RANK SHUTARSHI TRIPATHI; 326 RANK DHANUKONDA SRINIDHI; 333 RANK MURARI GANESH SAI; 334 RANK GUNDA GNANESH; 339 RANK YASH VASHISHT; 353 RANK SIKHAKOLLI GURU SAI TEJA

355 RANK VENNELA NITHEESH KUMAR; 369 RANK YASHDEEP SINGH; 379 RANK ALAPATI PURNA PRITAM REDDY; 384 RANK TUSHAR; 393 RANK POLAMARASETTY KARUNYA; 395 RANK KESHAV NAVANDAR; 399 RANK ANNEPU SATWIK; 401 RANK RAMANATHI SRI HARINATH; 402 RANK KOTHA HARDHIK REDDY; 405 RANK BETHI PRIYESH REDDY; 406 RANK THORAT ARNAV GORAKSHNATH

410 RANK AVVARU YASASVI; 420 RANK ANNAREDDY VENKATA TANISH REDDY; 421 RANK SANVI JAIN; 431 RANK AILONI SAHASRANSH REDDY; 435 RANK GURNOOR SOHAL; 436 RANK RAMIREDDYGARI SURENDHAR REDDY; 440 RANK KUSUKUNTLA VISHAL REDDY; 454 RANK THAMATAM JAYADEV REDDY; 465 RANK ANJAN SINGLA; 467 RANK SHUBHAJEET DAS; 470 RANK KRISH NARSARIA

481 RANK ANURAG KISHOR PATIL; 484 RANK PRABHNOOR; 494 RANK VASANTA SRIRAJ; 495 RANK VISHRUT GURRALA; 508 RANK KAMJULA SUMANTH REDDY; 509 RANK DEVESH MARYA; 519 RANK SATHVIK PRABHU; 522 RANK SANNAPUREDDY RAHUL REDDY; 525 RANK RAHUL RAO; 544 RANK NIKET GARG; 551 RANK KESHAV KAUSHIK

556 RANK LIKKA AKSHARA; 573 RANK SUVIT VISHWAKARMA; 579 RANK PANCHANENI ASHWIN RAO; 591 RANK SHOURYA AGARWAL; 599 RANK PULIGADDA SUHAS; 600 RANK GOLLAPALLI SURYA VENKATA MANIDEEP; 604 RANK CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM; 617 RANK BOREDDY SRI SAI ABHINAV REDDY; 620 RANK LAKSHIT JAIN; 645 RANK SRINIVAS REDDY GUNTAKA; 647 RANK ADITYAVARDHAN SRIVASTAVA

658 RANK KAKUMANU DHANUSH; 662 RANK RACHIT TUSHARBHAI JANI; 670 RANK DASARI UPENDRA; 671 RANK KARTIK GOYAL; 685 RANK PEDAPROLU LAKSHMI KUSHAL; 690 RANK KOLLI SURYA SHASHANK; 693 RANK THOTA DHEERAJESWAR; 694 RANK MARISETTI SAI CHARAN; 696 RANK IBTESAM AHMED; 704 RANK MUTHYAPU MANVIK; 708 RANK CHESTA JAIN

712 RANK YERRAIAHGARI RAM CHARAN GOUD; 713 RANK BOOSARAJU SACHIN; 714 RANK JALAGAM SAI RISHITH; 716 RANK SUJAL SATISH MOTAGI; 720 RANK THIRAPATI PRUDHVI REDDY; 724 RANK LAKSHAY KUMAR; 725 RANK BUGADA ROOPANSHA; 729 RANK KANAKALA JASWANTH KUMAR; 740 RANK PRIYAL PATEL; 764 RANK ADISH GUPTA; 767 RANK NANNAPANENI HARSHA KIRAN

772 RANK NITHISH B; 779 RANK BUDDA TANMAY; 780 RANK MOYYA HARSHA VARDHAN; 784 RANK AYUSH RAI; 787 RANK GOLLA SHRIRAM; 792 RANK KALLU VENKATA PRASUN; 795 RANK AARON JASON BAPTIST; 802 RANK KOLLI KARNAKAR REDDY; 803 RANK RAMALINGAM NAIDU ALLU; 804 RANK NEELA PRATHIK KUMAR; 807 RANK GOVINDU SIDHARTHA REDDY

808 RANK DHRUV MUNDRA; 809 RANK SAGARIKA SINHA; 813 RANK MOHAMMAD ASAD UR RAHMAN NISAR; 836 RANK ADITYA GARG; 838 RANK SWAMINATH SHIJU; 839 RANK PAKALA TARUN REDDY; 844 RANK ERANKI VENKATA JHANANI; 845 RANK VADDAMANU AAKASH AADHITHYA; 846 RANK PUNEETH NETTEM; 852 RANK KONCHADA HARSHITH SUBUDHI; 873 RANK CHALLARAPU ABHIRAM

874 RANK RISHABH PARWAL; 879 RANK KORADA JAYAVARDHAN; 880 RANK PATURI HEMANTH SAI; 891 RANK DHAIRYA GOYAL; 898 RANK M B THEJESSHWAR; 899 RANK VINAYAK CHANDRA SRIVASTAVA; 909 RANK LEKHYA PILLARIKUPPAM; 926 RANK RATTANDEEP SINGH PUAR; 928 RANK PENUGONDA VENKATA SRINIVAS; 929 RANK HARI SAI SRI TEJA DIKSHITH; 935 RANK PONNAGANTI PAVAN KUMAR

944 RANK KARRI VENKATA KARRENNA VYBHAV; 945 RANK RAMAGIRI SATHWIK; 973 RANK MUTHU S; 976 RANK NALLA NANDAN SANTOSH; 997 RANK NIHAR CHOUHAN; 998 RANK LAKKIREDDY DIXIT REDDY; 999 RANK TELAGAMSETTY MANIKANTA SAI; 1000 RANK PEMMASANI SRINAADO

Congratulations

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

VIJAYAWADA
RAMAN BHAVAN-I :
97040 65666, 96526 99222

VISAKHAPATNAM
80740 17511, 91772 06961

GUNTUR
97042 88444

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN Knowledge Hub NEET | IIT JEE | FOUNDATION COACHING CENTRES

VIZAG 91774 44307

www.srichaitanyaknowledgehub.com

జిందాల్ కార్మికుల వంటావార్పు


నిరసనలో శిబిరంలో సంఘాల నాయకులు, కార్మికులు

కొత్తవలస, జూన్ 9: జిందాల్‌నగర్‌లోని జేఎస్‌ఎల్ కర్మాగారం ఎదుట కార్మికులు చేపట్టిన నిరసనలో భాగంగా ఆదివారం వంటావార్పు చేపట్టారు. ఉత్తరాపల్లి గ్రామం తరపున గ్రామ సర్పంచ్ సింగంపల్లి గణేష్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గాడి ఈఅప్పారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ లాకౌట్ విధించిన తరువాత కార్మికులకు లే ఆఫ్ ఇవ్వడానికి కూడా కంపెనీ ఎందుకు వెనుకంజ వేస్తోందో అర్థం కావడం లేదన్నారు. లాకౌట్‌ను ఎత్తేసి కనీసం 20 రోజులు పని కల్పించినా యాజమాన్యానికి సహకరించడానికి కార్మికులు సుముఖంగా ఉన్నారన్నారు. లేఆఫ్ ఇవ్వకపోయి, లాకౌట్ ఎత్తేయకపోతే కార్మికులు ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. యాజమాన్యం మానవతాదృక్పథంతో కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకుడు నమ్మి చినబబాబు, టీఎన్‌టీయూసీ నాయకులు పిల్లా అప్పలరాజు,సలాది బీమయ్య, కార్మికులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిగా రామ్మోహన్‌నాయుడు

- ఉత్తరాంధ్ర నుంచి ఒకరికే అవకాశం
- ఎర్రన్నాయుడి వారసుడిగా రాజకీయ అరంగేట్రం



(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు గౌరవం లభించింది. కేంద్రమంత్రిగా ఆదివారం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం అనంతరం కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు కూడా పదవీబాధ్యతలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో జిల్లా అంతటా సైకిల్ యాత్ర చేపట్టి టీడీపీ కార్యకర్తలు, నాయకుల్లో కొత్త ఉత్తేజం తెచ్చారు. 2014లో శ్రీకాకుళం లోక్‌సభ స్థానానికి తొలి దఫా పోటీచేసి అనూహ్య మెజార్టీతో గెలుపొందారు. అలాగే పార్లమెంట్‌లో శ్రీకాకుళం జిల్లా ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ.. తెలుగురాష్ట్రాల సమస్యలను కూడా పార్లమెంట్‌లో చర్చిస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. 2019లో శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు చోట్ల టీడీపీ అభ్యర్థులు ఓటమిచెందినా కొద్దిపాటి మెజార్టీతో రామ్మోహన్‌నాయుడు గెలుపును అందుకున్నారు. 2024 ఎన్నికల్లో జిల్లాలో గతంలో ఎవరికీ లభించనంతగా బంపర్ మెజార్టీతో మూడోదఫా ఎంపీగా ఎన్నికయ్యారు. ఇప్పుడు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పొత్తులో భాగంగా రామ్మోహన్‌నాయుడి ప్రతిభను గుర్తించిన చంద్రబాబునాయుడు కేంద్రమంత్రి పదవికి సూచించారు. దీంతో ఆదివారం కేంద్రమంత్రిగా రామ్మోహన్‌నాయుడు పదవీబాధ్యతలు చేపట్టారు.

● తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నప్పుడల్లా కేంద్రప్రభుత్వంలో ఉత్తరాంధ్రకు అత్యంత ప్రాధాన్యం లభిస్తూనే ఉంది. గతంలో కింజరాపు ఎర్రన్నా యుడికి కేంద్రమంత్రి పదవి లభించింది. ఆ తర్వాత 2014లో విజయనగరం నుంచి అశోక్‌గజపతిరాజు కేంద్రమంత్రి అయ్యారు. ఇప్పుడు రామ్మోహన్‌నాయుడికి అవకాశం ఇచ్చారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: ఏపీటీఎఫ్

కలెక్టరేట్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు, పింఛన్‌దారుల సమస్యలు పరిష్కారించాలని ఏపీటీఎఫ్ (1938) నాయకులు డిమాండ్ చేశారు. విజయనగరంలోని యూత్‌హాస్టల్‌లో ఏపీటీఎఫ్ జిల్లా నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో విడుదల చేసిన దుర్మార్గమైన జీవో 117ను రద్దు చేయాలని కోరారు. ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియం కొనసాగించాలని కోరారు. పాఠశాల ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్‌ను బదిలీ చేయాలని, ఈయన వల్ల ఉపాధ్యాయులు ఎంతో ఆందోళనకు గురయ్యారని, సర్వీసు రూల్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీని ప్రకటించాలన్నారు. అంతకుముందు రామోజీరావు మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు పైడి రాజు, సుబ్బారెడ్డి, సత్యం, సదాశివరావు, డి.ఈశ్వరరావు, ఆర్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లు.. క్రీడాకారుల ఆశలపై నీళ్లు

- అధోగతిలో క్రీడా వికాస కేంద్రాలు
- పనులు ఎక్కడివక్కడే
- టీడీపీ హయాంలో మంజూరు
- కన్నెత్తి చూడని జగన్ సర్కారు
- క్రీడాకారుల విన్నపాలకు కలగని మోక్షం

రాజాం రూరల్, జూన్ 9: క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని నింపడంతో పాటు వారిలో ఆటలపై శ్రద్ధ పెరిగేలా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో మంజూరు చేసిన మినీ స్టేడియాలు (క్రీడా వికాస కేంద్రాలు) పునాదులకే పరిమితమయ్యాయి. కొన్ని చోట్ల పనులు కూడా ప్రారంభం కాలేదు. 2019లో రాష్ట్రంలో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం 2024లో ఘోరపరాభవం పాలై అధికారాన్ని కోల్పోయిన వరకూ కనీసం వీటివైపు కన్నెత్తి చూడలేదు. నిర్మాణాలను పూర్తి చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందింది. ఒక్క రూపాయి కూడా విదల్చలేదు. దీంతో గతంలో పట్టణాల్లో ప్రారంభించిన నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మరికొన్ని చోట్ల పిచ్చిమొక్కలు పెరిగిపోయి శిలాఫలకాలు కూడా కనిపించని దుస్థితి. జగన్ అయిదేళ్ల పాలన అన్నివర్గాలతో పాటూ క్రీడాకారుల్లోనూ అసంతృప్తి, నిరాశను మిగిల్చింది.


● నియోజకవర్గానికి ఒకటి వంతున జిల్లాలోని ఏడు నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా వికాస కేంద్రాలను నిర్మించాలని తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించి మంజూరు చేసింది. ఒక్కో క్రీడా వికాస కేంద్రానికి రూ.2 కోట్లు వంతున నిధులు కేటాయించింది. స్టేడియంతో పాటు మరుగుదొడ్లు, తాగునీటి బోరు, క్రీడాకారులకు విశ్రాంతి భవనం తదితర నిర్మాణాలను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా రాజాంలో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో క్రీడావికాస కేంద్రానికి జనవరి 28, 2018లో శంకుస్థాపన చేశారు. జిల్లాలోని ఆయా నియోజకవ ర్గాల శాసనసభ్యులు శంకుస్థాపనలు చేశారు. రాజాంలో ఓ షెడ్‌తో పాటు మరుగుదొడ్ల కోసం పునాదుల పనులు ప్రారంభించారు. బొబ్బిలిలో పునాదులు పూర్తిచేశారు. వీటిలో గ్రావెల్ వేసి విడచిపెట్టారు. ప్రభుత్వం మారాక అప్పటివరకూ జరిగిన నిర్మాణాలకు సంబంధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్ లకు బిల్లులు చెల్లించలేదు. దీంతో వారు పునాదుల్లో వేసిన గ్రావెల్‌ను తిరిగి తీసుకెళ్లిన దౌర్భాగ్యకర పరిస్థితి బొబ్బిలిలో చోటుచేసుకుంది. కాగా జిల్లా కేంద్రంతో పాటు ఎస్.కోట, చీపురుపల్లి, గజపతిన గరం, నెల్లిమర్ల మండల కేంద్రాలలో స్థలాలు ఎంపిక చేశారు. పనులు ప్రారంభమయ్యాయి కాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయి.

నోటిఫికేషన్ వెలువడ్డాక ఆగిన వైనం

2019లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావడంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అర్ధాంతరంగా అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయలేని పరిస్థితి వచ్చింది. దీంతో ఎక్కడి నిర్మాణాలు అక్కడే నిలిచిపోయాయి. ఆ ఎన్నికలలో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు విజయనగరం లోక్‌సభ స్థానంలో కూడా వైసీపీ అభ్యర్థులే విజయం సాధించారు. రెండుసార్లు జరిగిన మంత్రివర్గ విస్తరణల్లో బొత్స రెండు వేర్వేరు మంత్రిత్వ శాఖలు దక్కించుకున్నారు. కోలగట్ల వీరభద్రస్వామికి శాసనసభ డిప్యుటీ స్పీకర్ వంటి కీలకపదవి దక్కింది. కానీ అయిదేళ్లూ అధికారంలో ఉన్న ఎంపి, మంత్రితో పాటు ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లోని క్రీడావికాస కేంద్రాల నిర్మాణం వైపు కన్నెత్తి చూడలేదు. కేవలం రూ.2 కోట్లు వంతున నిధులు మంజూరు చేయించలేని దుస్థితిలో అధికారం అనుభవించారు. స్టేడియంల నిర్మాణం పనులు పూర్తి చేయించాలని జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో కూడా క్రీడాభిమానులు ఎమ్మెల్యేలను కోరినా ఫలితం దక్కలేదు.




బొబ్బిలిలో పునాదులకే పరిమితమైన మినీ స్టేడియం



సొంతూరు వదిలి.. సమస్యల్లో చిక్కి

- ఇబ్బందుల్లో ఎయిర్‌పోర్టు పునరావాస కాలనీవాసులు
- రెండు వారాలకొకసారి తాగునీరు
- వెలగని విద్యుత్ దీపాలు
- కాలువల్లో పేరుకుపోతున్న మురుగు
- రోడ్డు పక్కనే ప్రమాదకరంగా బండరాళ్లు

భోగాపురం: ఎయిర్‌పోర్టు పునరావాస కాలనీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. అన్ని సౌకర్యాలతో కాలనీ ఏర్పాటు చేస్తాం.. ఎటువంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరిస్తాం.. అని చెప్పి పుట్టిపెరిగిన గ్రామాలను ఖాళీ చేయించారు. తీరా పునరావాస కాలనీకి వెళ్లిన లబ్ధిదారులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ మాత్రమే అందజేసి చేతులు దులుపుకున్నారు. హామీలిచ్చిన అధికారులు నేడు ఏ మూలనా కానరావడం లేదు. దీంతో పునరావాస గ్రామ ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఎయిర్‌పోర్టు ఏర్పాటులో భాగంగా మరడపాలెం, ముడసర్లపేట, బొల్లింకలపాలెం, రెల్లిపేట గ్రామాలను పూర్తిగా తొలగించారు. మరడపాలెం, ముడసర్లపేట గ్రామాలకు చెందిన సుమారు 260 కుటుంబాలను పోలిపల్లి రెవెన్యూ లింగాలవలస సమీప కొండపై పునరావాస కాలనీ ఏర్పాటు చేసి, అక్కడకు తరలించారు. అయితే ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చిన సుమారు రూ.9.20లక్షలు పునాదులకే సరిపోకపోవడంతో కొంతమంది గృహ నిర్మాణాలు అసంతృప్తిగానే మిగిలిపోయాయి. కాలనీలో సీసీ రోడ్ల పక్కనే పెద్దపెద్ద బండరాళ్లు పడి ఉన్నాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అలాగే కాలనీ మధ్యలో ఉన్న బండరాళ్ల గుట్ట ప్రమాదకరంగా దర్శనమిస్తోంది.



సీసీ రోడ్డు పక్కన ఉన్న రాళ్లు



కాలనీ మధ్యలో ఉన్న బండరాళ్ల గుట్ట



ఇదీ కాలనీలో మురుగు కాలువల పరిస్థితి

తీవ్రమైన తాగునీటి సమస్య

పునరావాస కాలనీలో తాగునీటి సమస్య కూడా అధికంగా ఉంది. కొండ ప్రాంతం కావడంతో కొన్ని గృహాలకు మూడు రోజుల కొకసారి సుమారు 20 నిమిషాలు పాటు తక్కువగా తాగునీరు వస్తుంది. కొన్ని గృహాలకు వారానికి ఒకసారి, మరికొన్ని గృహాలకు రెండు వారాలకొకసారి తాగునీరు సరఫరా అవుతుంది. కొన్ని వీధుల్లో వీధి దీపాలు వెలగడంలేదు. కాలువల్లో మురుగు పేరుకుపోయి విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై పునరావస కాలనీ వాసులు స్థానిక నాయకులకు మొర పెట్టుకున్నా ఫలితం కానరావడం లేదని స్థానికులు వాపోతున్నారు.

కొండపైకి తీసుకొచ్చి వదిలేశారు

పచ్చని వాతావరణంలో సంతోషంగా ఉండే తమను కొండపై తీసుకొచ్చి వదిలేశారని, సొంతూరు, సొంతిల్లు వదిలి వేరే ప్రాంతంలో నివసించడం ఎంత ఇబ్బందులకు గురి కావలసి వస్తుందో ఇక్కడికి వచ్చిన తర్వాత తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పునరావాస కాలనీలో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



పునరావాస కాలనీలో రెండు వారాల కొకసారి తాగునీరు కొద్దిగా మాత్రమే వస్తుంది. వీధి దీపాలు వెలగడంలేదు. కాలువల్లో చెత్త పేరుకుపోయింది. ప్రశాంతగా పచ్చని చెట్ల మధ్య సంతోషంగా ఉండే మమ్మల్ని ఇలాంటి కొండపైకి తీసుకొచ్చి పడేశారు. ఇక్కడ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదు.

\- కొండపు లక్ష్మి, మరడపాలెం

అచ్చెన్న దృష్టికి కురుపాం సమస్యలు



అచ్చెన్నాయుడును కలిసిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి

గరుగుబిల్లి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆదివారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు అధిక మెజార్టీతో గెలుపొందిన జగదీశ్వరిని అభినందించారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లామని ఆమె చెప్పారు. ఈనెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా కురుపాం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతున్నారన్నారు. అచ్చెన్నను కలిసిన వారిలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మర్రాపు పురుషోత్తంనాయుడు, పొట్నూరు వెంకటనాయుడు, డొంకాడ రామకృష్ణ, వల్లరిగుడబ సర్పంచ్ ఆర్.గోవిందనాయుడు, బి.జగదీష్, తదితరులు ఉన్నారు.

జయకృష్ణ గెలుపుతో ర్యాలీలు



గురండిలో ఊరేగింపు నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తలు

భామిని: పాలకొండ నియోజకవర్గ జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గెలుపుతో గ్రామాల్లో పార్టీ అభిమానులు సందడి చేస్తున్నారు. ఆదివారం గురండి, వడ్డంగి, బిల్లుమడ గ్రామాల్లో టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు ర్యాలీలు నిర్వహించారు. మండల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సత్తిబాబును కలిసిన జనసేన పార్టీ నాయకులు

పాలకొండ: పాలకొండ నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షుడు గర్భాన సత్తిబాబు కోరారు. పాలకొండ నియోజకవర్గంలో సాధించిన చారిత్రక విజయం నేపథ్యంలో సత్తిబాబును భామిని, వీరఘట్టం, పాలకొండ మండలాల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి విజయానికి కృషి చేసిన జనసేన శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తలుపులమ్మ తల్లికి పూజలు

గరుగుబిల్లి: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి ఎమ్మెల్యేగా గెలుపొందితే మొక్కులు చెల్లించుకుంటామని పలు గ్రామాల టీడీపీ ప్రతినిధులు మొక్కుకున్నారు. కొత్తపల్లికి చెందిన టీడీపీ ప్రతినిధులు గొట్టాపు లక్ష్మంనాయుడు, త్రినాధరావు, స్వామినాయుడు, కృష్ణమూర్తి, తవిటినాయుడు ఆదివారం తూర్పు గోదావరి జిల్లాలోని తలుపులమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పలువురు తోటపల్లిలోని శ్రీవెంకటేశ్వరస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొంతమంది ఒడిశాలోని రాయగడ వెళ్లి మజ్జిగౌరమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.

బీజేపీ నాయకుల సంబరాలు



వీరఘట్టం: సంబరాలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

వీరఘట్టం: వీరఘట్టంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రిగాప్రమాణ స్వీకారం చేస్తుండడంతో బీజేపీ నాయకులు సంబరాలుచేశారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు.దేశాన్ని ప్రపంచంలో నెంబర్‌వన్‌గా తీర్చిది ద్దడంలో మోడీ కృషి చేశారని బీజేపీ నాయకుడు వెంకటనాయుడు తెలిపారు. కార్యక్రమంలో వీరఘట్టం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జామి లక్ష్మీనా రాయణ, బల్ల హరి పాల్గొన్నారు.

- **పాలకొండ:** భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పట్టణంలోని చిన్నకాపు సెంటర్‌లో ఆదివారం జనసేన, బీజేపీ నాయకులు కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు, డంపాయి సాయి, సంతోష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టంకాల దుర్గారావు, దుప్పాడ గణేష్, ఉప్పాడ చంద్రశేఖర్, దుప్పాడ రమణ, సమరసింగు శ్రీనివాస రావు, దుప్పాడ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

భామిని: ఏపీ ఆదర్శపాఠశాలలో 7, 8 తరగతుల మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.శివకుమార్ తెలిపారు. ఏడో తర గతిలో 8, ఎనిమిదో తరగతిలో 4 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 13లోగా ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేయాలన్నారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు ఉంటాయన్నారు. మరింత సమాచారం కోసం 9440322964 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

గర్భిణుల వసతి గృహం పరిశీలన

గుమ్మలక్ష్మీపురం: స్థానిక గర్భిణుల వసతి గృహాన్ని కేంద్ర బృందం ఆదివారం సందర్శించింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఈ బృంద సభ్యులు గర్భిణుల వసతి గృహ నిర్వ హణ తదితర అంశాలను పరిశీలించారు. గర్భిణులతో మాట్లాడి అన్ని అంశాలను తెలుసుకున్నారు. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో గుమ్మలక్ష్మీపురం, సాలూరులో పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గర్భిణుల వసతిగృహాన్ని ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు సుమారు 150 గర్భిణులను ఈ వసతిగృహాల్లో ఉంచి సుఖ ప్రస వాలు చేసి వారి ఇళ్లకు పంపామని చెప్పారు. రహదారి సౌకర్యం లేని మారుమూల గిరిశిఖర గ్రామాల్లోని గర్భిణులను ఈ వసతి గృహానికి తీసుకొచ్చి, పౌష్టికాహారాన్ని అందించి, ప్రతివారం వైద్యుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేస్తూ.. ఆసుపత్రి ప్రసవాలు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. దీనిపై సభ్యులు మల్లై సైన్వాల్, సుదర్శన్ భగత్ తదితరులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వసతిగృహాల నిర్వహణను నీతిఆయోగ్ సంతృప్తి వ్యక్తం చేసింది. అనంతరం గర్భిణులకు ఢిల్లీ బృందం సభ్యులు పండ్లు అందించారు.



గర్భిణులకు పండ్లు అందిస్తున్న ఢిల్లీ బృందం

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరిసిన జిల్లా విద్యార్థులు



రిషి వర్ధన్ | భరత్ కుమార్ | హేమంత్ | రేవంత్ సాయి | జయవర్ధన్

కలెక్టరేట్: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మెరిసారు. జాతీయ స్థాయిలో పలువురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి చక్కని ప్రతిభ చూపారు. గత నెల 26న పట్టణంలోని గాజులరేగ పరిధిలో ఉన్న సీతం ఇంజినీరింగ్ కాలేజీ, డెంకాడలో ఉన్న ఎంవీజీఆర్ కాలేజీల్లో ఈ పరీక్షలు జరిగాయి. రెండు సెషన్‌లు కలిసి సుమారు జిల్లా వ్యాప్తంగా వెయ్యి మందికి పైబడి విద్యార్థులు పరీక్షలు రాశారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో మెంటాడ మండలం పోరాం గ్రామానికి చెందిన మజ్జి రిషివర్ధన్‌కు జాతీయ స్థాయిలో 59 ర్యాంకు రాగా, ఓబీసీ కోటలో 4 ర్యాంకు వచ్చింది. గజపతినగరం మండలం పురిటిపెంటకు చెందిన బి.భరత్‌కుమార్‌కు జాతీయ స్థాయిలో 516 ర్యాంకు రాగా, ఓబీసీ కోటలో 74 ర్యాంకు వచ్చింది. విజయనగరంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో ఉంటున్న అల్లు హేమంత్‌కు జాతీయ స్థాయిలో 521 ర్యాంకు, ఓబీసీలో 75 ర్యాంకు వచ్చింది. పార్వతీపురంలో పరిధిలోగల మెట్టవలసకు చెందిన ఆర్.రేవంత్ సాయికి జాతీయ స్థాయిలో 535 ర్యాంకు, ఓబీసీలో కేటగిరిలో 77 ర్యాంకు వచ్చింది. అలాగే పార్వతీపురం పరిధిలోగల ఎం.భానుప్రకాష్‌కు జాతీయ స్థాయిలో 703 ర్యాంకు, ఓబీసీలో 96 ర్యాంకు వచ్చింది. విజయనగరం కలెక్టరేట్ సమీపంలో ఉంటున్న కోరాడ జయవర్ధన్‌కు జాతీయ స్థాయిలో 789 ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో 127 ర్యాంకు వచ్చింది. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా చక్కని ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు అభినందించారు.

- **చీపురుపల్లి:** చీపురుపల్లికి చెందిన రాగాల అఖిల్ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. మద్రాసు ఐఐటీ ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో అఖిల భారతీయ ఓపెన్ కేటగిరీలో 1343 ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో 211వ ర్యాంకు సాధించాడు. అఖిల్ తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కాగా, తల్లి గృహిణి. ఇటీవల విడుదల అయిన మెయిన్స్‌లో కూడా అఖిల్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు.
- **బాడంగి:** వైద్య కళాశాలలో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్-2024 ప్రవేశ పరీక్షలో వాడాడ గ్రామానికి చెందిన కొల్లి భానుశంకర్ 720 మార్కులకుగానూ 675 మార్కులు సాధించాడు. జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో 11229 ర్యాంకు ఓబీసీలో 4664 ర్యాంకు సాధించాడు.
- **బొబ్బిలి:** బొబ్బిలి పట్టణానికి చెందిన విద్యార్థులు జేఈఈ (అడ్వాన్స్‌డ్) ర్యాంకులు సాధించారు. సీహెచ్‌ఎస్ రోహిత్ 219 మార్కులతో 1504 జనరల్ ర్యాంకును, 243 ఓబీసీ ర్యాంకును సాధించాడు. గంట గురుదత్త అభినవ్ ఓబీసీ కేటగిరీలో 1094, సీఆర్ఎల్ ర్యాంకు 5564 ర్యాంకు సాధించాడు.
- **రాజాం:** జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో రాజాంకు చెందిన సతివాడ కార్తీక్ ఆల్ ఇండియాలో 1056 ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో 161వ ర్యాంకు సాధించాడు. అలాగే మొయ్యి హర్షవర్దన్ ఆల్ ఇండియాలో 780వ ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో 115 ర్యాంకు సాధించాడు.

నాగమాధవికి అభినందన



నాగమాధవిని అభినందిస్తున్న జనసేన నాయకులు

చీపురుపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విషయం సాధించిన కూటమి అభ్యర్థి లోకం నాగమాధవిని చీపురుపల్లి జనసేన ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు అభినందించారు. మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న నాగమాధవి నివాసంలో ఆదివారం ఆమెను కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో జనసేన పార్టీ గుర్ల మండల అధ్యక్షుడు యడ్ల సంతోష్, పార్టీ నాయకులు అట్టాడ కనకంనాయుడు, కర్నపు కనకరాజు, జనసేన శంకర్, కార్యకర్తలు ఉన్నారు.

గచ్చలవలసలో టీడీపీ సంబరాలు



రామ్‌మల్లిక్‌నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

చీపురుపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించిన నేపథ్యంలో మండలంలోని గచ్చలవలస గ్రామంలో ఆదివారం టీడీపీ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, దన్నాన సూరపునాయుడు, డా.ఆర్.విజయసారధినాయుడు, కూనుబిల్లి సన్యాసిరావు, జనసేన ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న బంగార్రాజు



మొక్కు తీర్చుకుంటున్న బంగార్రాజు

భోగాపురం: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మొక్కుకుని, ఆ మొక్కును తీర్చుకున్నానని టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు ఆదివారం స్థానిక విలేకర్లకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ దర్గాలో మొక్కు చెల్లించినట్టు చెప్పారు.

రామోజీరావుకు నివాళి

గుర్ల: స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద టీడీపీ, జనసేన, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన, స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా రామోజీరావుకు ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డా.సుంకరి రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, జనసేన విజయనగరం కోఆర్డినేటర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నరవలో ట్యాంకర్లతో తాగునీటి సరఫరా



ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్న దృశ్యం

గంట్యాడ: మండలంలోని నరవ గ్రామంలో తాగునీటి సరఫరాకు ఇబ్బంది వచ్చింది. గత రెండు రోజులుగా గ్రామంలోని ఉన్న పీడబ్ల్యూడీ స్కీం పని చేయక పోవడంతో ఈ సమస్య వచ్చింది. ఈ పరిస్థితిలో గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి రామునాయుడు ఆదివారం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేశారు. దీంతో మహిళలు తమ ఇళ్ల వద్ద బిందెలకు నీరు పట్టుకున్నారు. సుమారు 40 ట్యాంకర్లు నీరు సరఫరా చేశారు. ఇదే విషయం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సంతోష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా గ్రామంలోని ఉన్న పీడబ్ల్యూడీ స్కీం మరమ్మతులకు గురయ్యిందని, తిరిగి పునరుద్ధరించి ఆదివారం సాయంత్రం నీరు సరఫరా చేసినట్టు తెలిపారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



విజేత టీంతో ఎస్ఐ సూర్యకుమారి

భోగాపురం: క్రీడలతోనే మానసిక ఉల్లాసం అని ఎస్ఐ పి.సూర్యకుమారి అన్నారు. భోగాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రతిఒక్కరికీ శరీరక శ్రమ ఎంతో అవసరమన్నారు. అనంతరం గెలుపొందిన టీమ్‌లకు ఆమె నగదు బహుమతులు అందజేశారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

గుర్ల: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం తరగతుల ముగింపు సభ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భానుప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఈ శిబిరంలో స్పోకెన్ ఇంగ్లీషు, కంప్యూటర్ తోపాటు క్యారమ్స్, చదరంగం, ఆటలు, పాటలు, క్విజ్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే మాతృభూమి సేవా సంఘం స్విస్ అధ్యక్షుడు బూర్లె పైడిపునాయుడును సన్మానించారు. కేజీబీవీ ఎస్‌వో జానకీ, లైబ్రేరియన్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా..

లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి

కొమరాడ: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 2018-19లో నిర్మించిన ఇళ్లకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురిచేసిందని, కొత్తగా కొలువు దీరుతున్న ప్రభుత్వం బిల్లులు చెల్లించి లబ్ధిదారులను ఆదుకోవాలని సీపీఎం నాయకుడు కె.సాంబమూర్తి ఒక ప్రకటనలో కోరారు. కొమరాడ మండలంలో సుమారు 2,400 గృహాలు మంజూరు చేయగా, 1,210 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ప్రారంభించి వివిధ స్థాయిల్లో నిర్మాణాలు జరిపినప్పటికీ వైసీపీ ప్రభు త్వం బిల్లులు మంజూరు చేయలేదన్నారు. ఆ కారణంగా అనేకమంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారన్నారు. వీరందరికీ టీడీపీ ప్రభుత్వం నూతన గృహాలకు అందిస్తున్న నిధులు అందించి ఆదుకోవాలని కోరారు.

ఘనంగా అభయాంజనేయస్వామి జయంత్యుత్సవం



తిరువీధిలో కోలాటం ఆడుతున్న దృశ్యం

పాలకొండ: పట్టణంలోని చెక్‌పోస్టు జంక్షన్ వద్ద ఉన్న అభయాంజనే యస్వామి జయంతి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరువీధి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవంలో కోలాటం ఆడుతూ, బాణసంచా కాల్చుతూ స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గరుగుబిల్లి చేరిన విద్యా సామగ్రి

గరుగుబిల్లి: ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యా సామగ్రి మండల కేంద్రానికి చేరుకుంది. ఆదివారం ప్రత్యేక వాహనంపై మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్‌కు విద్యా సామగ్రిని తరలించారు. మొదటిగా నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు చేరాయని ఎంఈవో కె.కొండలరావు తెలిపారు. అనంతరం బ్యాగులు, బూట్లు వచ్చాయన్నారు. ఈనెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలల వారీగా పంపిణీ చేస్తున్నారని చెప్పారు. పాఠ్య పుస్తకాలు కొంతమేర రావాల్సి ఉందన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
మా అక్షరం - మీ ఆయుధం
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబర్లకు సంప్రదించగలరు.
ACM : 9985411514, విజయనగరం : 9985411533
పార్వతీపురం : 9985403035, సాలూరు : 9492900300




ఎస్‌కోట రూరల్: ధర్మవరంలో జనసైనికుల సంబరాలు


విజయనగరం: కోట వద్ద కూటమి నాయకుల సంబరాలు


బొబ్బిలి: మల్లమ్మపేటలో సంబరాలు

వాడవాడలా కూటమి సంబరాలు

విజయనగరం దాసన్నపేట, జూన్ 9: ఎన్‌డీఏ కూటమి దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్రమోదీ ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో కూటమి పార్టీల బీజేపీ, టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు నిర్వ హించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎన్‌ఈఆర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఢిల్లీ వెళ్లగా, పార్టీ నాయకులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, కుసుమంచి సుబ్బారావు, సుధీర్‌తో పాటు జనసేన విజయనగరం నియోజకవర్గ నాయకురాలు పాలవలస యశస్విని, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, ఆ పార్టీ నగర అధ్యక్షుడు ప్రసాదుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారుబాబు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, పిళ్లా విజయ్‌కుమార్, అవ నాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిరెడ్డి శివప్రసా ద్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ కూటమి సారథ్యంలో మూడో సారి ముచ్చటగా బాధ్యతలు చేపట్టడం దేశాభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధి ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో గత పాలకులు, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ● **బొబ్బిలి:** బొబ్బిలి పట్టణ పరిధిలోని మల్లమ్మపేట గ్రామంలో 23, 24 వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆదివారం రాత్రి గెలుపు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కూటమి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన బేబీనాయన అత్యధిక మెజారిటీతో గెలుపు సాధించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు విజయోత్సవాలను జరుపుకున్నారు. బాణసంచా కాల్చుతూ, పార్టీ జెండాలతో ఇంటింటికీ వెళ్లి స్వీటు బాక్సులను పంపిణీ చేశారు. వీధివీధినా డ్యాన్సులు చేశారు. ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పార్టీ కోసం కష్టపడ్డవారందరితో విందుభోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు రాంబార్కి శరత్‌బాబు, వాసిరెడ్డి సత్యనారా యణ, సీనియర్ నేత రౌతు రామ్మూర్తి, కౌన్సిలర్లు కళ్యంపూడి లక్ష్మీసత్యనా రాయణ, పోల జనార్దన్, తెంటు రమేష్, దిబ్బగుడ్డివలస ఎంపీటీసీ వెన్నెల నాగరాజు, కునుకు శివ తదితరులు పాల్గొన్నారు.

● **శృంగవరపుకోట రూరల్:** మండలంలోని ధర్మవరం గ్రా మంలో జనసైనికులు ఆదివారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. బజారు సెంటర్‌లో కేకు కోసి.. పేదలకు దుస్తులు అందించారు. అనంతరం జనసేన నాయకులు కుసుమంచి నానాజీ, డేవిడ్, పెద్ది డేవిడ్, బమ్మిడి సన్యాసిరావు, కోరాడ బంగారయ్య మాట్లాడుతూ కూటమి విజయంలో పవన్ పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో సతీష్‌కుమార్, చరణ్‌కుమార్, జగన్, కక్కల కొటరావు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


వెంకటేష్ (ఫైల్)

భోగాపురం, జూన్ 9: మండలం అవనాం సమీప జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం సిరిపురం గ్రామానికి చెందిన బుడ్డుపు వెంకటేష్(33) మృతి చెందినట్లు ఎస్‌ఐ పి.సూర్యకుమారి తెలిపారు. హైద్రాబాద్‌లో సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తున్న వెంకటేష్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు విశాఖ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ చికిత్స అనంతరం తిరిగి కారులో స్వగ్రామానికి బయలుదేరారు. విశాఖ - శ్రీకాకుళం రోడ్డులో మార్గమధ్యలో అవనాం జంక్షన్ వద్ద మూత్రవిసర్జన నిమిత్తం కారు దిగి రోడ్డు దాటుతుండగా అదే సమయంలో శ్రీకాకుళం వైపు నుంచి విశాఖ వైపు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సూర్యకుమారి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మృతుడికి భార్య శ్రీలేఖతో రెండు సంవత్సరాల క్రితమే వివాహం అయ్యింది.

ఆటో బోల్తా.. ఐదుగురికి తీవ్రగాయాలు


బోల్తా పడిన ఆటో

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని సప్పగూడ గ్రామ సమీపంలో ప్రధాన రహదారి వద్ద ఆటో బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలయ్యాయి. గొరటి గ్రామంలో జరిగిన వివాహ శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న 14 మందిలో ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో సమీప తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారని సమాచారం. ఆటోలో ప్రయాణిస్తున్న వారంతా లప్పటి గ్రామానికి చెందిన గిరిజనులు. మిగతా వారికి స్వల్ప గాయాలు కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

● నిలిచి గెలిచిన కూటమి అభ్యర్థులు
● సమష్టి కృషితోనే జిల్లా క్లీన్‌స్వీప్

ఒక్కటై.. విజేతలై



సమష్టి కృషి.. సహకారంతోనే జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, ఎంపీ సీటును ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులు గెలుచుకున్నారు. ఆది నుంచీ ఒకటే వ్యూహంతో అడుగులు వేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థి కేడర్‌తో కలిసికట్టుగా ముందుకెళ్లారు. ఎప్పటికప్పుడు అధినేత సలహాలను తీసుకుని యథాతథంగా అనుసరించారు. ఫలితంగా అద్వితీయమైన విజయాన్ని అందుకున్నారు.

విజయనగరం(ఆంధ్రజ్యోతి):
జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యే టిక్కెట్‌ను పలువురు ఆశించారు. అయితే వివిధ సామాజిక వర్గాలు, సమీకరణలు, సర్వేలు, పొత్తుల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ అధినేతలు సంయుక్తంగా సీట్లు కేటాయించారు. ఆ సమయంలో కొన్ని నియోజకవర్గాల్లో టిక్కెట్ ఆశించిన కీలక నాయకులు నిరాశ పడ్డారు. వారిని చంద్రబాబు పిలిపించి సర్దిచెప్పారు. భవిష్యత్‌కు హామీ ఇచ్చారు. దీంతో భంగపడ్డవారంతా మళ్లీ శాంతించి ఎప్పటిలా అభ్యర్థులతో కలిసి పనిచేశారు. పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లాలని సంకల్పించారు. జగన్ ఓటమే ముఖ్యమని, కూటమి రావాలని నినదిస్తూ ఎన్నికల ప్రచారం నుంచి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. గెలుపునకు విశేషమైన స్నేహహస్తం అందించారు. దీంతో 30 ఏళ్ల తరువాత జిల్లా వ్యాప్తంగా టీడీపీ క్లీన్‌స్వీప్ చేసింది.

● నెల్లిమర్ల నియోజకవర్గాన్ని తీసుకుంటే కర్రోతు బంగార్రాజు ఇక్కడి సీటును ఆశించారు.. ఇందుకోసం ఆయన పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకుని కేడర్‌ను సమాయత్తం చేశారు. అంతలో పొత్తులో భాగంగా ఈ సీటును మిత్రపక్షమైన జనసేనకు కేటాయించారు. లోకం నాగమాధవికి టిక్కెట్ ఇచ్చారు. ఆ సమయంలో బంగార్రాజు కొంత ఇబ్బంది పడ్డారు. అధినేత పిలిచి మాట్లాడాక ఎప్పటిలా ఉత్సాహంగా పనిచేశారు. ఫలితంగా జనసేన అభ్యర్థి మంచి మెజార్టీతో గెలిచారు.

● గజపతినగరం నియోజకవర్గం విషయానికి వస్తే కొండపల్లి కొండలరావు తనయుడు కొండపల్లి శ్రీనివాస్‌కి సీటును కేటాయించారు. ఈ సీటును అదే కుటుంబం నుంచి మాజీ ఎమ్మెల్యే డాక్టరు కెఏ నాయుడు ఆశించారు. సీటు దక్కకపోవడంతో నిరాశ చెందారు. కొన్ని రోజులు కార్యకర్తలకు దూరంగా ఉన్నారు. అధినేత చంద్రబాబు అమరావతికి పిలిచి మాట్లాడారు. భవిష్యత్‌కు భరోసా ఇవ్వడంతో ఆయన కూడా తనవంతు సహకరించారు.

● చీపురుపల్లి సీటు తనకే వస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున బలంగా ఆశించారు. కాని ఎచ్చెర్ల సీటుని మిత్రపక్షమైన బీజేపీకి కేటాయించడంతో అక్కడి సీటు ఆశించిన కళా వెంకటరావును చీపురుపల్లి నుంచి పోటీ చేయించారు. దీంతో నాగార్జున మౌనం వహించారు. చంద్రబాబు, లోకేష్‌లు ఇద్దరు నాగార్జునతో మాట్లాడారు. భవిష్యత్తుకి భరోసా ఇవ్వడంతో ఆయన ఎప్పటిలా జోష్‌తో పనిచేశారు.

● ఎస్.కోట టిక్కెట్‌ను కోళ్ల లలితకుమారితో పాటు ఎన్ఆర్ఐ గొంప కృష్ణ ఆశించారు. వీరిద్దరూ రెండేళ్లనుంచి నియోజ కవర్గంలో పార్టీ కార్యక్రమాలు చేపట్టా రు. రైతులు, యువ కులతో మమేకమ య్యారు. దీంతో ఆదిష్టానం ఇద్దరినీ పిలిపించి సయోధ్య కుదిర్చింది. ఆధిపత్య పోరును పక్కన పెట్టాలని కోరింది. ఆ తర్వాత కోళ్ల లలితకుమారి గెలుపు కోసం గొంప కృష్ణ కూడా కష్టపడ్డారు. ఇదే సమయంలో ఇందుకూరి సుధారాజు కూడా పార్టీలోకి చేరి కోళ్ల లలితకుమారి విజయానికి విశేషంగా సహకారం అందించారు.

గడ్డి ట్రాక్టర్ దగ్ధం


ట్రాక్టర్‌పై గడ్డి కాలిపోతున్న దృశ్యం

వేపాడ, జూన్ 9: మండలంలోని సింగరాయి నుంచి గడ్డితో వెళ్తున్న ట్రాక్టర్ అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. సింగరాయి నుంచి ఆదివారం ట్రాక్టర్‌తో గడ్డి తరలిస్తున్న నేపథ్యంలో సోంపురం మీసేవ వద్దకు వచ్చే సరికి విద్యుత్ తీగకు గడ్డి తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కాగా ట్రాక్టర్ డ్రైవర్ చాకచక్యంగా పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ట్రాక్టర్ నిలిపేసి ఇంజన్ తప్పించడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ట్రాక్టర్‌పై పరిమితికి మించి గడ్డి తరలించడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు వాపోతున్నారు.

పేకాటరాయళ్లు అరెస్టు

పార్వతీపురం రూరల్: మండలంలోని లక్ష్మీనారాయణపురం సమీపంలో పేకాట శిబిరంపై దాడిచేసి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్‌ఐ దినకరన్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన దాడుల్లో 1,20,035 స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలోని ఎక్కడైనా సారా విక్రయాలు జరిగినా, తయారు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు.

సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలి

విజయనగరం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని, సీపీఎస్‌ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంపీ రమణ, ఎన్‌వీ పైడిరాజు అన్నారు. ఆదివారం కణపాకలోని యూత్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి హాజరయ్యారు. ముందుగా ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ రమణ, పైడిరాజులు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షన్‌దారుల సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. జీఓ నెంబరు 115ని రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు ఎ సదాశివరావు, డి ఈశ్వరరావు, కృష్ణ, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం

రాజాం: పురపాలక సంఘం పరిధిలోని పలు ప్రాంతాలకు సోమవారం తాగునీటి సరఫరా ఉండదని కమిషనర్ రామప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పొగుటివలస వెళ్లే రహదారిలో తాగునీటి ప్రధాన పైపులైన్ లీకవుతున్నందున, మరమ్మతులు పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, సాయంకాలంలోగా పూర్తిచేసి తాగునీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటామని, అందుకు డోలపేట వద్దగల రక్షిత మంచినీటి పథకం నుంచి డోలపేట, బుచ్చింపేట, పొనుగుటివలస, మారుతినగర్, 2, 3, 4, 5 లైన్లు తదితర ప్రాంతాలకు మంగళవారం నుంచి యధావిధిగా తాగునీరు సరఫరా చేయనున్నామని, ఈవిషయంలో ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.

రేపు తాగునీటి సరఫరా బంద్

శృంగవరపుకోట: తాటిపూడి ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు మంగళ, బుధవారాలు తాగునీటి సరఫరా ఉండదని ప్రాజెక్ట్ జేఈ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక మరమ్మతుల్లో భాగంగా నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

తెలుగుజాతి ఖ్యాతిని రామ్మోహన్ పెంచారు

రాజాం: కింజరాపు ఎర్రనాయుడి వారసుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలుగుజాతి ఖ్యాతిని పెంచారని టీడీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర మంత్రి వర్గంలో మొదటి స్థానం సంపాదించి ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠను ఇనుమడింప చేసిన ఘనత రామ్మోహన్‌నాయుడుదే అన్నారు. ఆయకు పదవి కట్టబె ట్టడం ఆనందంగా ఉందని కోండ్రు తెలిపారు. ప్రధాని మోదీకి రామ్మోహన్‌నాయుడుపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, అందుకే క్యాబినెట్ స్థానం దక్కిందన్నారు. ఈ పరిణామం రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతో ఉపయోగకర మన్నారు. మూడో సారి ఎంపిగా ఎన్నికైన రామ్మోహన్ నాయుడు తెలుగు జాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చందులూరులో భారీ ఊరేగింపు

లక్కవరపుకోట, జూన్ 9: మండలంలోని చందులూరు గ్రామంలో ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విజయోత్సవ ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ కొల్లు రమణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. మందుగుండు సామగ్రి, డీజే శబ్దాలతో గ్రామం కార్యకర్తలు, నేతలు, అభిమానుల కేరింతల నడుమ మార్మోగాయి. లలితకుమారి, రాంప్రసాద్‌లను భారీ గజమాలతో సత్కరించారు. చందులూరు గ్రామంలో టీడీపీకి అత్యధిక మెజార్టీ వచ్చినందున రమణమూర్తిని లలితకుమారి దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల నుంచి మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలు వేలాదిగా హాజరయ్యారు.

కోళ్లకు అభినందనల వెల్లువ


ఎల్‌కోట:కోళ్ల లలితకుమారిని అభినందిస్తున్న శిష్టకరణాల నేతలు

లక్కవరపుకోట, జూన్ 9: ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి ఆదివారం వివిధ వర్గాలనుంచి అభినందనలు వెల్లువెత్తాయి. నియోజకవర్గ శిష్టకరణాల యూనియన్ నాయకులు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అలాగే 5మండలాలకు సంబంధించిన వివిధ యూనియన్లు, పలు సామాజిక వర్గాల వారిగా అభినందనలు తెలిపారు. నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు లలితకుమారిని కలిసి పుష్పగుచ్చాలతో వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ఘన విజయం ఉద్యోగస్థులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజల సొంతమని లలితకుమారి పేర్కొన్నారు. ● **కొత్తవలస:** ఆదివారం మండలంలోని రామలింగపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కోళ్ల రమణమ్మ, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కోళ్ల వెంకట రమణ, గ్రామానికి చెందిన శెట్టిబలిజ సామాజిక వర్గం ప్రజలు ఎల్‌కోటలో జరిగిన కార్యక్రమంలో పెద్దఎత్తున అభినందనలు తెలిపారు. కొత్తవలస గ్రామం నుంచి మండల టీడీపీ అధ్యక్షుడు గొరపల్లి రాము, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ● **వేపాడ:** మండలంలోని దబ్బిరాజుపేట గ్రామానికి చెందిన మహిళలు మర్యాదపూర్వకంగా ఆదివారం కోళ్ల లలితకుమారిని కలిశారు. గ్రామానికి చెందిన దేశం పార్టీ నాయకుడు పొట్నూరు ప్రసాద్ భార్య రేవతి సారథ్యంలో మహిళలు ఎమ్మెల్యే లలితకుమారిని ఎల్‌కోటలో కలిసి సన్మానించడంతో పాటు అభినందించారు.

జనసైనికుని కుటుంబానికి వితరణ



బొబ్బిలి, జూన్ 9: బొబ్బిలి పట్టణ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు వంగపండు శంకరరావు ఆకస్మికంగా మృతిచెందాడు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణా కార్యదర్శి పాలూరు ఆదివారం సాయంత్రం గొల్లపల్లి వెళ్లి శంకరరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. జనసేన పార్టీ కుటుంబానికి అండగా నిలుస్తుందని బాబు వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట జనసైనికులు పాల్గొన్నారు.

← జనసైనికుని కుటుంబాన్ని పరామరిస్తున్న జనసేన నేత బాబు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక


కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులైన పూర్వవిద్యార్థులు

బొబ్బిలి, జూన్ 9: స్థానిక రాజాకళాశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల సంఘం కన్వీనర్, రిటైర్డ్ సీనియర్ రైల్వే అధికారి ఆర్.రాఘవరావు ఆధ్వర్యంలో అప్పటి విద్యార్థులంతా సమావేశం నిర్వహించుకున్నారు. 1969-70 టెన్త్, 1970-72 ఇంటర్, 1973-76 డిగ్రీ బీకామ్ బ్యాచ్‌కు చెందిన నాటి విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని ఎంతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ రిటైరైనప్పటికీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడానికి అనుసరించే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రముఖ మానసిక వైద్యనిపుణులు వి. విజయగోపాల్, ఎస్ఎస్ ప్రసాద్, వి.రమణమూర్తి ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. నాటి గురువులు శివన్నాయుడు, సుశీలమ్మ, గోనా వెంకటరావు, ఎంవీఎస్ మూర్తి, రఘునాథరావు, వి.జనార్దన్, నారాయణమూర్తి, సీతారామరాజు, తామాడ కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

సత్ప్రవర్తనతో మెలగాలి


యువతకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ వాసుదేవ్

విజయనగరం క్రైం, జూన్ 9: గ్రామాల్లో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా యువత సత్ప్రవర్తనతో మెలగాలని విజయనగరం రూరల్ ఎస్‌ఐ వాసుదేవ్ చెప్పారు. ఆదివారం రూరల్ పరిధిలోని యువతను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి సహకరించాలన్నారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే, కేసులు నమోదు చేస్తామని అన్నారు. గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దన్నారు.

ఇకపై రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు


అలుగుబిల్లిలో బోరుబావులు ప్రారంభిస్తున్న దృశ్యం

శృంగవరపుకోట రూరల్, జూన్ 9: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు పాలనలో ఈ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి-సంక్షేమం వంటివి సమానంగా చూస్తారని టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని అలుగుబిల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బోరుబావులను సర్పంచ్ బోని ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం సంక్షేమాల పేరుతో ప్రజలను దోచుకుందని, ఇక అలాంటి జరగవని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డుసభ్యులు, పెద్దలు ఉన్నారు.

మట్టి మాఫియాకు అడ్డుకట్ట పడేనా?


స్థలాల చదునుకు మట్టి వేసిన దృశ్యం

శృంగవరపుకోట రూరల్: మండలంలోని మట్టిమాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ప్రభుత్వ చెరువులు, రైతుల పొలాల్లోని మట్టిని సైతం కొల్లగొడుతున్నారు. మండలంలోని పోతనాపల్లి, సంతగైరమ్మపేట తదితర ప్రాంతాల్లో ఆదివారం దర్జాగా మట్టి తవ్వకాలు చేశారు. తవ్విన మట్టిని వాణిజ్య సముదాయాలను కప్పేందుకు, భవన నిర్మాణాల కోసం అమ్ముకున్నారు. తమ కళ్ల ముందే ఇంత జరుగుతున్నా ఏఒక్కరూ పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికే వీరి వల్ల ప్రభుత్వ చెరువులు రూపుమారి ప్రమాదకరంగా తయారయ్యాయి. వీటిని అరికట్టకపోతే భవిష్యత్‌లో ప్రాణనష్టం సంభవించినా ఆశ్చర్యం లేదని పలువురు అంటున్నారు. మండలంలో చెరువుల పరిరక్షణకు ఒక శాఖ ఉన్నా అది నిద్రపోతుందా.. అని ప్రశ్నిస్తున్నారు.

వైసీపీ ఒత్తిడితో స్వామి ఆభరణాలపై హంగామా

● నేడు ఆస్తులు కొల్లగొడుతున్నా చోద్యం చూస్తున్న దేవదాయ శాఖ

బొబ్బిలి, జూన్ 9: 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బొబ్బిలి, విజయనగరం రాజుల భరతం పట్టాలని శపథం పూనింది. అందులో భాగంగా రాజుల ఆధీనంలో మాన్సాస్, రామతీర్థం, బొబ్బిలి శ్రీవేణుగోపాలస్వామి ఆలయాల ఆస్తులపై నానా హంగామా చేశారు. ఉత్తరాంధ్రను శాసించిన ఒకప్పటి వైసీపీ నేత, జగన్‌కు ముఖ్య అనుచరునిగా వ్యవహరించిన ఓ నేత ప్రోద్బలంతో బొబ్బిలి రాజులపై కక్షగట్టే కార్యక్రమాలు చేపట్టారు.

-బొబ్బిలి శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించి బంగారు ఆభరణాలు ఖజానాలో ఉన్నాయి. వాటిని రాజులు స్వాహా చేశారన్న వైసీపీ నాయకుల ప్రధానమైన ఆరోపణలతో దేవదాయ శాఖాధికారులు ఆ ఆభరణాలను ఖజానా నుంచి బయటకు తీయించి లెక్కించి బహిరంగంగా లెక్కించారు. తీరా వాటన్నిటినీ లెక్కిస్తే పలు బంగారు ఆభరణాలు రికార్డుల్లో కన్నా ఎక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. 2021 ఆగస్టులో ఈ లెక్కింపు ప్రకియ జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్తగా ఉన్న ఆర్‌వీసుజయ్‌కృష్ణరంగారావు, ఆయన సోదరుడు బేబీనాయన వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన కారణంగా వారి పలుకుబడిని అధికారుల ద్వారా దెబ్బతీయాలని ప్రయత్నించి వైసీపీ ప్రభుత్వం కంగుతింది. రికార్డుల్లో చూపిన దానికన్నా స్వామి బంగారు ఆభరణాలు ఎక్కువగా ఉండడంతో వారి నోట్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది.

●తాజాగా పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ దేవస్థానంకు చెందిన గుర్రపు కోనేరు (నారాయణ పుష్కరిణి)లో సుమారు ఐదున్నర ఎకరాలకు పైగా భూములను కొంతమంది తప్పుడు రిజిస్ట్రేషన్లతో ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఎమ్మెల్యేగా ఎన్నికైన బేబీనాయన, హిందూ ఉత్సవసమితి ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాక, మొత్తం భాగోతంపై సమగ్రదర్యాప్తు జరిపి స్వామి ఆస్తులను రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ, పోలీసుల తీరుతెన్నులపై భక్తలోకం పెద్దఎత్తున ధ్వజమెత్తుతోంది.

● వేణుగోపాలస్వామి వారి బంగారు ఆభరణాలపై నానా రభస చేసి అభాసుపాలైన వైసీపీ ప్రభుత్వం అధికారులను ఇందుకోసం పావులుగా వాడుకుంది. మరి కళ్లెదుట స్వామి వారి భూములకు, ఇతర ఆస్తులకు రెక్కలు వస్తుంటే చోద్యం చూడడం ఏమిటన్న అపవాదను మూటగట్టుకుంటున్నారు.

● చారిత్రాత్మకమైన బొబ్బిలి పట్టణానికి తలమాణికంగా నిలుస్తున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి అపారమైన ఆస్తులు, సంపదలున్నాయి. 499.17 ఎకరాల భూములతో పాటు విలువ కట్టలేని రీతిలో మణిమాణిక్యాలు, ఆభరణాలు ఉన్నాయి. సుమారు 470 ఎకరాల భూములు అన్యాక్రాంతంలో ఉండగా, ఆభరణాలు వగైరా బ్యాంకుల్లో నిక్షిప్తమై ఉన్నాయి. 1857వ సంవత్సరంలో బొబ్బిలి సంస్థానాధీశులు సుమారు అయిదెకరాల కైవారంలో నిర్మించిన ఈ ఆలయం అద్భుతమైన శిల్పకళాసంపదతో అలరారుతుంది. ఆలయ భూములు అజ్జాడ గ్రామంలో 474.81 ఎకరాలు, గొల్లపల్లిలో 10.27 ఎకరాలు, పాతబొబ్బిలిలో 9.04 ఎకరాలు, ఎంబనవలసలో 3.65 ఎకరాలు, నారాయణపురంలో 1.40 ఎకరాలున్నాయి. అన్యాక్రాంతంలో భూములను స్వామివారికి చెందేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఎన్నో సంవత్సరాల నుంచి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

● దురాక్రమణకు గురైన భూములు, ఆస్తులను పరిరక్షించాలన్న భక్తుల డిమాండ్ ఏమేరకు ఫలిస్తుందో వేచిచూడాలి. అనువంశిక ధర్మకర్తమండలికి చెందిన బేబీనాయన ఎమ్మెల్యేగా ఎన్నికైనందున, టీడీపీ అధికారంలోనికి వచ్చినందున దేవదాయశాఖ భూములకు రక్షణ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం

బొబ్బిలి, జామి ఆలయాల రెండింటికీ నేనే ఈవోగా పనిచేస్తున్నాను. స్వామి ఆస్తులకు సంబంధించి అన్ని రకాల అంశాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం. అన్యాక్రాంతంలో ఉన్న భూముల సర్వే ప్రక్రియ జరుగుతోంది. ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. గుర్రపుకోనేరు అంశాన్ని జిల్లా కలెక్టరుకు, జిల్లా ఎస్పీకి తెలియజేశాం. అక్రమంగా నిర్మించిన షెడ్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం ఎలా ఆదేశిస్తే అలా నడుచుకోవడం మా కర్తవ్యం.

- ఎం. ప్రసాదరావు, ఆలయ ఇన్‌చార్జి ఈవో బొబ్బిలి

వర్మపై దాడి.. పవన్ సీరియస్..!



- వన్నెపూడి ఘటనపై విచారణకు ఆదేశం
- కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌కు బాధ్యతలు
- వారం రోజుల్లో పిఠాపురానికి జనసేనాని
- నివేదిక అందగానే బాధ్యులపై చర్యలు
- జనసైనికులు సంయమనం పాటించాలి: నాగబాబు

అమరావతి (ఆంధ్రజ్యోతి), పిఠాపురం, జూన్ 9: పిఠాపురంలో జనసేన గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన మాజీ ఎమ్మెల్యే వర్మపై కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో జరిగిన దాడిని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సంఘటన వెనుక ఎవరున్నారు..? అనే దానిపై వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీనిపై విచారణ జరిపే బాధ్యతలను పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ అప్పగించారు. ప్రస్తుతం ఆయన నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఆదివారం ఢిల్లీ వెళ్లారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఈ నెల 12న జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజీబిజీగా ఉంటారు. అనంతరం ఆయన పిఠాపురం వెళ్లి అక్కడ పరిస్థితిని చక్కదిద్దనున్నారు. ఈ లోగా సంఘటనకు కారణాలు, ఇతర అంశాలపై పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నివేదిక సిద్ధం చేయాని ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగానే పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఈ ఘటనలో పాలొన్నట్టు తెలిస్తే మాత్రం వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్న హెచ్చరికలు పంపించారు. తప్పు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించది లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఇప్పటికే హెచ్చరించారు. అధినేత పవన్ కల్యాణ్ వచ్చిన తర్వాత ఘటనపై తుదినిర్ణయం తీసుకోనున్నారు.

ఘటనపై వివరాలు సేకరిస్తున్నాం: నాగబాబు

వన్నెపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మపై జరిగిన దాడి, తదనంతర పరిణామాలు పార్టీ దృష్టికి వచ్చాయని, దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఆదివారం తెలిపారు. పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఇందులో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుచేసిన వారిని ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తాటిపర్తి గ్రామంలో జరిగిన సంఘటన గురించి తమకు సమాచారం ఉందని, పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక నేతలతో చర్చించి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. జనసైనికులందరూ సంయమనం పాటించాలని కోరారు. సాధ్యమైనంత వరకూ తాను కూడా నియోజకవర్గంలోనే అందుబాటులో ఉంటానని, సమస్యలు ఏమైనా ఉంటే కూర్చొని పరిష్కరించుకుందామని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మారు

- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

తిరుమల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటు వేశారని, దీనిపై చర్చ ఎందుకని అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని వ్యాఖ్యానించారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఓడిపోవడంపై స్పందిస్తూ 'ఇది ప్రజాతీర్పు అన్నారు. ఆ తీర్పుకు శిరసా వహించాల్సిందే. సీన్ ఈజ్ ఓవర్ అన్నారు. 40 శాతం ఓట్లు వచ్చాయని ఇప్పటికే జగన్మోహన్‌రెడ్డి తెలిపారని, అక్కడినుంచి నిలబడి వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. ఇదే తమ ప్రధాన అజెండా అని చెప్పారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి గిరిజనులంతా తరలిరావాలి: ధారునాయక్

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడి ప్రమాణస్వీకార కార్యక్రమానికి గిరిజనులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఘనవిజయం సాధించిన కూటమి తరఫున ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించే దినంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. 16గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ సర్కార్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి, రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన గిరిజనులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో గిరిజనులు ఎదుర్కొన్న ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

వీసీలు స్వచ్ఛందంగా తప్పుకోవాలి: ఏఎస్ రామకృష్ణ

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన విశ్వవిద్యాలయాల ఉపకులపతులందరూ వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా తొలగించక ముందే స్వచ్ఛందంగా తప్పు కోవాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన చేస్తూ, ముఖ్యంగా ఆంధ్రావర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, నాగార్జున వర్సిటీ వీసీ రాజశేఖర్ వైసీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొన్నారు. వర్సిటీల్లో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంపై దృష్టి పెట్టకుండా, వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. అత్యుత్సాహంతో వర్సిటీల్లో వైఎస్సార్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. వైసీపీ ఘోరంగా ఓడిపోయి, కూటమి ఘన విజయంతో అధికారం చేపడుతున్నా, ఇంకా ఏ ముఖం పెట్టుకుని, వీసీ పదవుల్లో కొనసాగుతారని మండిపడ్డారు.

బాబు పాలనలో ఏపీ అభివృద్ధి చెందాలి

- కాబోయే సీఎంకు నవీన్ పట్నాయక్ అభినందనలు

భువనేశ్వర్, జూన్ 9: టీడీపీ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కాలని బీజేడీ చీఫ్, ఒడిసా ఆపద్ధర్మ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించినందుకు చంద్రబాబును అభినందించారు. చంద్రబాబుతో మాట్లాడి అభినందనలు తెలియజేశానని ఆదివారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన రాజకీయ జీవితంలో చంద్రబాబుతో సుదీర్ఘ అనుబంధం ఉందని నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించగా, వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే.

హైవేపై ఒరిగిన విద్యుత్ స్తంభాలు

- బెంబేలెత్తిన వాహనదారులు.. కాంట్రాక్టర్ కక్కుర్తే కారణం
- కత్తిపూడి- ఒంగోలు హైవేపై తప్పిన పెను ప్రమాదం



గుడివాడ, జూన్ 9: కాంట్రాక్టర్ కక్కుర్తి ఫలితంగా ఏకంగా జాతీయ రహదారి పైనే విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిపై ఒక్కసారిగా స్తంభాలు వంగిపోవడంతో వాహనదారులు బెంబెలెత్తిపోయారు. గుడివాడ మండలం రామనపూడి గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం సుమారు 11.30 గంటలకు ఒక్కొక్కటిగా 7 స్తంభాలు నెలకొరిగాయి. అయితే ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒరిగిన స్తంభాలు దాదాపుగా రహదారికి సగానికి పైగా ఆక్రమించడంతో ప్రమాదకరంగా మారాయి. కాగా, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. విద్యుత్ అధికారులు తీరిగ్గా సాయంత్రం 5 గంటలకు ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి వైర్లను కత్తించారు. స్తంభాలను యథావిధిగా వదిలేశారు. కనీసం అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయలేదు. దాదాపు ఐదున్నర గంటలపాటు ప్రజలు ఆ ప్రాంతంలో బిక్కుబిక్కు మంటూ గడిపారు. ఇక, ఈ స్తంభాలను వైసీపీ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్ నాసి రకంగా వేశారు. స్తంభాలు నిలబెట్టే క్రమంలో సరైన ఫౌండేషన్ వేయలేదు. కక్కుర్తిగా పనులు చేపట్టడంతో అవి ఒరిగిపోయాయి. కాంట్రాక్టర్ వైసీపీ ముఖ్య అనుచరుడు కావడంతో అధికారులు నోరుమెదపలేకపోయారన్న ప్రచారం సాగుతోంది.



గేట్లకు రోప్ లేకుండా ఉన్న గాజులదిన్నె ప్రాజెక్టు



అసంపూర్తిగా జీడీపీ ఆనకట్ట బలోపేతం పనులు

'గాజులదిన్నె'కు గండం!

- గేట్లు పెట్టారు.. రోప్ కనెక్షన్లు మరిచారు
- వరద పోటెత్తితే గేట్లు తెరిచే అవకాశమే లేదు
- 30 కోట్ల బిల్లులు రాక చేతులెత్తేసిన కాంట్రాక్టరు
- జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పొంచి ఉన్న ముప్పు
- మరో 'అన్నమయ్య డ్యాం' కాకముందే స్పందించాలి
- సాగునీటి నిపుణులు, రైతుల వినతులు

(కర్నూలు-ఆంధ్రజ్యోతి)

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల మనుగడ ప్రమాదంలో పడింది. జగన్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కారణంగా ఇప్పటికే కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అక్కడో ప్రాజెక్టు ఉందనే ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో గాజులదిన్నె జలాశయానికీ అలాంటి ముప్పే పొంచి ఉంది. ప్రాజెక్టు ఆధునీకరణ, మరమ్మతుల్లో భాగంగా కొత్త గేట్లు బిగించారు. అయితే వాటి నిర్వహణకు వీలుగా రోప్స్, లైనాప్ ప్లేట్లు వంటివి ఏర్పాటు చేయలేదు. డ్యాం ఎగువన వర్షాలు పడుతున్నాయి. వరద పోటెత్తితే గేట్లు ఎత్తే అవకాశం లేకపోవడంతో ప్రాజెక్టుకు ప్రమాదం తప్పదని సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు జగన్ ప్రభుత్వంలో రూ.30 కోట్లు బిల్లులు చెల్లించకపోవడంతో ఆరు నెలలు క్రితమే కాంట్రాక్టరు చేతులెత్తేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే గాజులదిన్నె కూడా అన్నమయ్య ప్రాజెక్టు తరహాలో ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాయలసీమ జిల్లాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో కర్నూలు జిల్లా గాజులదిన్నె (దామోదరం సంజీవయ్య సాగర్) ప్రాజెక్టు ఒకటి. కర్నూలు జిల్లా గోనేగండ్ల, కోడుమూరు, కృష్ణగిరి, దేవనకొండ, డోన్ మండలాల్లోని పలు గ్రామాల్లో రబీ పంటలకు 24,372 ఎకరాలకు సాగునీరు, కర్నూలు నగరం, కృష్ణగిరి, డోన్ పట్టణాలతో పాటుగా 125 గ్రామాలకు తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారానే అందుతోంది. బండగట్టు రక్షిత మంచినీటి పథకం ద్వారా పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా కాలువ నుంచి 3 టీఎంసీల నీటిని కేటాయించారు. దీంతో జలాశయం సామర్థ్యం 7.5 టీఎంసీలకు పెంచాలనే లక్ష్యంగా రూ.108 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ఆ తర్వాత జగన్ ముఖ్యమంత్రిగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సవరించి 5.5 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రూ.37 కోట్లతో ఆనకట్ట బలోపేతం, ఎత్తు పెంచడం వంటి పనులు చేపట్టారు. మరో రూ.12కోట్లతో కొత్త గేట్ల ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ పనులను బీఎస్‌వీ కన్‌స్ట్రక్షన్, శ్రీశ్రీ విఘ్నేశ్వర కన్‌స్ట్రక్షన్ సంస్థలు దక్కించుకోగా.. విజయవాడకు చెందిన కాంట్రాక్టరు కోటిరెడ్డి సబ్ కాంట్రాక్టు తీసుకుని 2022 ఏప్రిల్ 26న పనులు చేపట్టారు.



ప్రాజెక్టుకు కొత్తగా ఏర్పాటు చేసిన గేట్లు

భారీ వరదొస్తే తిప్పలే

గాజులదిన్నె ప్రాజెక్టు ఆరు గేట్ల డిశ్చార్జ్ కెపాసిటీ (వరద విడుదల సామర్థ్యం) 80 వేల క్యూసెక్కులు. ఈ గేట్లకు దశాబ్దాలుగా మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టాయి. నిర్వహణ కష్టంగా మారింది. కొత్త గేట్ల ఏర్పాటులో భాగంగా 2023 సెప్టెంబరులోనే ఫ్యాబ్రికేషన్ (తయారీ), ఎరక్షన్ (పాతవాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చడం) వంటి పనులు పూర్తి చేశారు. వాటిని కిందకు, పైకి ఎత్తేందుకు(లిఫ్ట్) వీలుగా రోప్ కనెక్షన్లు, లైనాప్‌ప్లేట్స్ వంటి కీలకమైన పనులు చేయాల్సి ఉంది. చిన్న పనులే అయినా గేట్ల నిర్వహణలో ఇవే కీలకం. ఆనకట్ట బలోపేతం, గేట్ల ఏర్పాటు పనులకు దాదాపు రూ.30 కోట్ల మేర బిల్లుల చెల్లింపునకు జగన్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు చేయలేనంటూ కాంట్రాక్టరు చేతులెత్తేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైంది. రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. కర్నూలు జిల్లాలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 77.7 మి.మీ. కాగా ఆదివారం (9వ తేదీ) నాటికే 97.9 మి.మీ. కురిసింది. 3శాతం అధిక వర్షపాతం నమోదైంది. జలాశయం ఎగువన పత్తికొండ మండలంలో 89.9 మి.మీ.కు గానూ 154.6 మి.మీ. (72% అధికం), ఆలూరు ప్రాంతంలో 77.5 మి.మీ.కు గానూ 108.2 మి.మీ.(40% అధికం), మద్దికెర మండలంలో 70.2 మి.మీ.కు గానూ 77.4 మిల్లీమీటర్లు (10% అధికం) వర్షం పడింది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే ఆకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అదే జరిగితే డ్యాంకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఎఫ్ఆర్ఎల్ లెవల్ దాటి వరద పోటెత్తితే గేట్లు ఎత్తాల్సి వస్తుంది. కొత్తగేట్లకు రోప్స్, లైనాప్ ప్లేట్ల పనులు చేయకపోవడంతో ఆనకట్టకు గండి కొట్టకపోతే కొట్టుకుపోయే ప్రమాదం లేకపోలేదు. కడప జిల్లాలో 2022 నవంబరులో అధిక వరద అన్నమయ్య ప్రాజెక్టుకు పోటెత్తడంతో ఒక గేటు రోప్ తెగిపోయి అడ్డంగా ఇరుక్కుపోవడంతో పైకి ఎత్తలేని పరిస్థితి. సామర్థ్యానికి మించి వరద రావడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 40 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు పలు గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. అలాంటి పరిస్థితులు రాకముందే గాజులదిన్నె ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు పూర్తిచేసి నిర్వహణకు అనుకూలంగా రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

తక్షణమే మరమ్మతులు చేపడతాం

గాజులదిన్నె ప్రాజెక్టుకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం. రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. భారీ వరదలు వస్తే ఆనకట్టకు ప్రమాదం ఉన్న మాట నిజమే. కాంట్రాక్టరుపై ఒత్తిడి తెచ్చి తక్షణమే మిగిలిన పనులు చేయిస్తాం. ప్రాజెక్టుకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

- కబీర్‌బాషా, సీఈ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కర్నూలు



వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 99 కోట్లు

- అసెంబ్లీలో 79% మంది నేరచరితులే
- 138 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

న్యూఢిల్లీ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): తాజాగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 138 (79%) మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 98 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మొత్తం ఎమ్మెల్యేల్లో 162 మంది సంపన్నులు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 174 మంది అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ శనివారం ఓ నివేదిక విడుదల చేసింది. టీడీపీ తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యేగా గెలిచిన పల్లె సింధూర రెడ్డి అఫిడవిట్‌ను విశ్లేషించలేదు. 2019లో ఎమ్మెల్యేలుగా గెలిచినవారిలో 96 (55%) మందిపై క్రిమినల్ కేసులుండగా ఈసారి వారి సంఖ్య మరింత పెరిగింది. ముగ్గురిపై హత్య, 32మందిపై హత్యాయత్నం కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. 22మందిపై మహిళలపై దాడులకు పాల్పడిన కేసులు ఉండగా, ఒక ఎమ్మెల్యేపై అత్యాచారం కేసు నమోదైంది. పార్టీలవారీగా చూస్తే టీడీపీ తరఫున గెలిచిన 134మంది ఎమ్మెల్యేలలో 115 మంది, బీజేపీ టికెట్‌పై గెలిచిన 8 మంది, జనసేన తరఫున విజయం దక్కించుకున్న 10 మంది, వైసీపీ తరఫున గెలిచిన ఆరుగురిపై క్రిమినల్ కేసులున్నాయి. సీరియస్ క్రిమినల్ కేసులు నమోదైన వారిలో టీడీపీలో 82మంది, బీజేపీలో ఐదుగురు, జనసేనలో ఏడుగురు, వైసీపీలో నలుగురు ఉన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ

గత అసెంబ్లీ ఎన్నికలలో 163 మంది కోటీశ్వరులు గెలవగా ఈసారి 162మంది గెలిచారు. టీడీపీలో 127, జనసేనలో 18, వైసీపీలో 9, బీజేపీలో 8 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులేనని ఏడీఆర్ తెలిపింది. ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ ఈసారి రూ.65.07 కోట్లు ఉండగా, గత అసెంబ్లీలో రూ.27.87 కోట్లుగా ఉంది. టీడీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.67.97 కోట్లు ఉండగా, వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.99.19 కోట్లుగా ఉంది. బీజేపీ శాసనసభ్యుల సగటు ఆస్తుల విలువ రూ.34.29 కోట్లు, జనసేన ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.40.43 కోట్లుగా ఉంది.

- టీడీపీ అధినేత చంద్రబాబు రూ.931 కోట్ల ఆస్తితో అగ్రస్థానంలో ఉన్నారు. రెండోస్థానంలో నారాయణ రూ.824 కోట్లు, వైఎస్ జగన్ రూ.757 కోట్లతో మూడో స్థానంలో ఉన్నారు.
- మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజుకు అందరికంటే అతి తక్కువగా రూ.12 లక్షల ఆస్తి ఉంది.
- రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీష రూ.19 లక్షలు, కర్నూల్ ఎమ్మెల్యే జయసూర్యకు రూ.21 లక్షల ఆస్తులున్నాయి.
- పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ కుటుంబ ఆదాయం దాదాపు రూ.73 కోట్లు ఉంది.
- విద్యార్హతల వారీగా చూస్తే.. 49 మంది ఎమ్మెల్యేలు 5 నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నారు.
- 122 మంది డిగ్రీ ఆపై ఉన్నత విద్యావంతులు. ముగ్గురు డిప్లొమా చేశారు.
- వయసుల వారీగా చూస్తే.. 12 మంది 25-40 ఏళ్ల మధ్య, 118 మంది 41-60 ఏళ్ల మధ్య 43 మంది 61-80 ఏళ్ల మధ్య ఉన్నారు. ఒక ఎమ్మెల్యే వయసు 82 ఏళ్లు.

సీఐడీ ఆధీనంలో 'బేవరేజెస్'

- కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు
- ఫైళ్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు

అమరావతి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో జరిగిన అవకతవలను నిగ్గుతేల్చేందుకు సీఐడీ దూకుడు పెంచింది. రెండు రోజులుగా విజయవాడ ప్రసాదంపాడులోని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు చేస్తోంది. బేవరేజెస్ ఎండీ కార్యాలయం మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోపిడీయే లక్ష్యంగా ప్రభుత్వ షాపుల ద్వారా అమ్మకాలు సాగించి, కమీషన్లు కొల్లగొట్టిన వైనంపై విచారణ చేస్తోంది. ఇష్టానుసారం ధరలు పెంచేసి, కమీషన్ల రూపంలో వేల కోట్లు దండుకున్న వ్యవహారంలో ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. ఐదు అంతస్తులున్న భవనంలో మొదటి రెండు ఫ్లోర్లు ఎక్సైజ్ కార్యాలయంగా వాడుకుంటున్నారు. పై మూడంతస్తులు కార్పొరేషన్‌కు సంబంధించినవి. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి కార్యాలయానికి వచ్చి ఫైళ్లు తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందడంతో ఈ నెల 7న హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో సీఐడీ సోదాలు చేపట్టింది. అక్కడినుంచి వచ్చిన తర్వాత బేవరేజెస్ ఎండీ కార్యాలయాన్ని సీజ్ చేసింది. బయట పోలీసుల్ని కాపలా పెట్టి సీఐడీ అధికారులు లోపల సోదాలు చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సోదాలు కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ హయాంలో ఒక బాక్సు(కేసు) లిక్కర్‌పై రూ.250, బీరు కేసుపై రూ.150 చొప్పున వసూళ్లు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తున్నారు. ఏడాదికి నాలుగు కోట్ల కేసులకు తగ్గకుండా ఐదేళ్లలో 20 కోట్ల కేసుల మద్యం విక్రయించి వేల కోట్లు దండుకున్న అక్రమార్కులను గుర్తించే పనిలో ఉన్నారు. కమీషన్ల రూపంలో దోచుకున్న వేల కోట్లలో జగన్‌కు వాటా వెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో ఆ డబ్బు దాచి, అందులో కొంత ఎన్నికల్లో ఖర్చు చేశారని, మిగిలిన డబ్బంతా బెంగళూరుకు తరలించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమాలు ఇలా..

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 2019 అక్టోబరులో ప్రభుత్వ మద్యం షాపుల్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 మద్యం షాపులను పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు. మద్యం షాపుల్లో ఏ బ్రాండ్లు అమ్మాలనేది ప్రభుత్వమే నిర్ణయించేది. లిక్కర్ కేసుపై రూ.250, బీరు కేసుపై రూ.150 కమీషన్‌గా ఇవ్వాలని మద్యం కంపెనీలకు వైసీపీ పెద్దలతో ప్రతిపాదన పెట్టించింది. ఇందుకు కంపెనీలు అంగీకరించలేదు. దీంతో... 'మీకు నష్టం జరగకుండా మద్యం ధర పెంచుతాం. ఆ పెంచిన ధరను తిరిగి కమీషన్ రూపంలో ఇవ్వండి' అనే విధానం తెచ్చారు. అందుకు కొన్ని కంపెనీలు అంగీకరించాయి. ప్రముఖ బ్రాండ్ల ఎంఎన్‌సీ కంపెనీలు మాత్రం ఒప్పుకోలేదు. దీంతో ఆయా కంపెనీల బ్రాండ్లను షాపుల్లో విక్రయించడం ఆపేశారు. 2020 జనవరి నుంచి వైసీపీ ప్రభుత్వ మద్యం షాపుల్లో జగనన్న బ్రాండ్లను విక్రయించింది. అలా అమ్మిన ప్రతి లిక్కర్ కేసు నుంచి వైసీపీ పెద్దలకు ముడుపులు అందాయి. గత ఐదేళ్లలో అమ్ముడైన లిక్కర్‌పై రూ.3600 కోట్లు, బీరుపై రూ.900 కోట్లు ప్రభుత్వం నుంచి కంపెనీలకు వెళ్లి, వైసీపీ నేతలకు చేరాయి. మొదట ఈ నగదు వసూలు వ్యవహారాన్ని హైదరాబాద్ కేంద్రంగా నడిపారు. కంపెనీలకు బిల్లులు చెల్లించిన వెంటనే వెళ్లి హైదరాబాద్‌లో కమీషన్లు ఇచ్చేవారు. ఈ క్రమంలోనే జగన్‌కు సన్నిహితంగా ఉండే ఓ ఫార్మా కంపెనీకి రూ.300కోట్లు ఇచ్చారు. ఆ కంపెనీపై ఐటీ దాడులు జరిగి మొత్తం సీజ్ చేయడంతో దుకాణాన్ని బెంగళూరుకు మార్చారని కంపెనీల ప్రతినిధులు అంటున్నారు. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీ నడిపే వైసీపీ పెద్దల సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి ఈ వసూళ్లకు కేంద్రంగా వ్యవహరించారు. ఆ తర్వాత అనేక మంది వచ్చారు. సీఐడీ వీరందరికీ నోటీసులు పంపి విచారించే అవకాశం ఉంది. మద్యం బాటిళ్ల కేసులపై కమీషన్లు, ఇటు కార్పొరేషన్‌లో వసూళ్లు కలిపి మొత్తంగా 5 వేల కోట్లకు పైగానే దోపిడీ చేసినట్లు తెలుస్తోంది.

రెండు రాష్ట్రాల్లో ఎంత తేడా...

మేన్షన్ హౌస్ బ్రాందీ 180మి.లీ. క్వార్టర్ బాటిల్ కేసు (48 సీసాలు) ఏపీ బేవరేజెస్ కంపెనీల నుంచి రూ.1697కు కొనుగోలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం దాన్ని రూ.1094కు తీసుకుంది. అంటే ఓ కేసు ధరలో వ్యత్యాసం రూ.603. ఈ మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కు అనధికారికంగా చేరినట్టు ఆరోపణలు ఉన్నాయి. జగన్ ప్రభుత్వం మద్యం షాపుల్లో ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.220కి విక్రయించగా, తెలంగాణలో రూ.170కే అమ్మారు. ఇలా పేదలకు అధిక ధరలకు మద్యం అంటగట్టి వేల కోట్లు వెనకేసుకున్నారు.

వాసుదేవరెడ్డి నుంచి సజ్జల దాకా..

జగన్ పాలనలో మద్యం దోపిడీ తతంగం నడిపించేందుకు ఎక్సైజ్, బేవరేజెస్ కార్పొరేషన్‌లో పలువురు కీలకంగా పనిచేశారు. కమీషన్లు ఇచ్చే కంపెనీలకు మాత్రమే ఎండీ వాసుదేవరెడ్డి ఆదేశాల మేరకు ఆర్డర్లు వెళ్లేవి. తమకెందుకు ఇవ్వరని ఇతర ఉత్పత్తిదారులు ప్రశ్నిస్తే.. ఏదో మమ అనిపించేవారు. ఆ బ్రాండ్లను షాపుల్లో పెట్టి అమ్మకుండా, వాటిని ఎవరూ కొనట్లేదని వెనక్కి పంపేవారు. ఏ రోజు ఏ బ్రాండ్లు ఎక్కువ అమ్మాలన్నది సజ్జల రామకృష్ణారెడ్డి నిర్ణయించేవారు. ప్రతిరోజూ ఉదయం సజ్జల నుంచి బ్రాండ్ల చార్టు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌కు వెళ్లేది. ఆయన దాన్ని మద్యం డిపో మేనేజర్లు, షాపుల్లో సేల్స్‌మెన్‌కు పంపేవారు. దాని ప్రకారం మద్యం విక్రయించేవారు. మద్యం కంపెనీలకు బకాయిల విడుదల వ్యవహారాలను కార్పొరేషన్‌లో పదవీ విరమణ చేసిన వేణుగోపాల్ చూసేవారు. ప్రతి బిల్లులో 20శాతం కమీషన్ తీసుకుని బకాయిలు విడుదల చేసేవారు. మరో రిటైర్డ్ అధికారి శ్రీనివాసరెడ్డి 3నెలలుగా స్టాకు అమ్ముడుపోలేదనే కారణాన్ని చూపి ఎడాపెడా కంపెనీల నుంచి గ్రౌండింగ్ చార్జీలు వసూలు చేశారు.

బెట్టింగులే బలిగొన్నాయా?!

- అనుమానాస్పద స్థితిలో వైసీపీ నాయకుడి మృతి
- ఎన్నికల ఫలితాల రోజు నుంచి అజ్ఞాతంలోనే..

నూజివీడు టౌన్, జూన్ 9: ఏలూరు జిల్లా నూజివీడు మండలం తూర్పుదిగవల్లి వైసీపీ నాయకుడు జగ్గవరపు వేణుగోపాలరెడ్డి ఆదివారం అనుమానాస్పద స్థితిలో తన మామిడి తోటలోని షెడ్డు వద్ద మృతి చెందారు. తూర్పు దిగవల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భర్త అయిన వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీల గెలుపు, ఓటములపై పలు బెట్టింగ్‌లకు మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సమాచారం. దాంతో పాటు తాను సైతం భారీగా బెట్టింగులు కాసి డబ్బు కోల్పోయినట్టు చెప్పుకొంటున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయల వరకు ఎన్నికల బెట్టింగుల్లో మధ్యవర్తిగా లేదా ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాల రోజు నుంచి వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు కనిపించలేదు. ఈ క్రమంలో రెండురోజుల క్రితం పలువురు పందెం రాయుళ్లు వేణుగోపాల్‌రెడ్డి ఇంటిపై దాడి చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున అతడు తన మామిడి తోటలోని షెడ్డు వద్ద అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉండగా స్థానికులు గమనించి నూజివీడు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండడంతో గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు నూజివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు నూజివీడు రూరల్ ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.



వేణుగోపాల్‌రెడ్డి



జిమ్‌కు తిరిగి ఎన్టీఆర్ పేరు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్, సాయి తదితరులు

మళ్లీ 'ఎన్టీఆర్ జిమ్'గా..

- గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో వైసీపీ శిలాఫలకాల ధ్వంసం
- వందలాదిగా పాల్గొన్న వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు
- 'ఎన్టీఆర్'ని టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు: బ్రాహ్మణ చైతన్య వేదిక

గుంటూరు, జూన్ 9: గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ జిమ్ పేర్లను మార్చేందుకు గత వైసీపీ పాలకులు చేసిన కుట్రలను బ్రాహ్మణ చైతన్య వేదిక భగ్నం చేసింది. ఆ మేరకు స్టేడియంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం ధ్వంసం చేశారు. స్టేడియంలోని జిమ్ నూతన భవనంపై 'ఎన్టీఆర్ జిమ్' అంటూ భారీ అక్షరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ ఎవరైనా అన్న ఎన్టీఆర్ పేరును టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియంను వైఎస్సార్ స్టేడియంగా పేరు మార్చేందుకు వైసీపీ ప్రజాప్రతినిధులతో అధికారులు కుట్రపన్నారన్నారు. అందుకోసమే స్టేడియంలో నూతన భవన నిర్మాణం చేపట్టి వైఎస్సార్ జిమ్‌గా పేరు పెట్టేందుకు శిలాఫలకం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దీనిపై తాము హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశామని, అయినా.. మున్సిపల్ అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై నిర్మాణ పనులు ఆపకుండా అక్రమంగా కొనసాగించారని విమర్శించారు. హైకోర్టులో పిల్ పెండింగ్‌లో ఉన్నా, ఎన్నికల కోడ్ ఉన్నా అప్పటి మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి తదితరులు వైఎస్సార్ పేరుతో శిలాఫలకాలు ప్రారంభించేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారన్నారు. దీనిపైనా తాను హైకోర్టులో మరో పిల్ వేయగా వైసీపీ ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. భవన నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.49 లక్షలు కేటాయించినట్లుగా చూపి ప్రజాధనాన్ని నొక్కేశారని, నూతన ప్రభుత్వం తక్షణమే ఆడిట్ జరిపించి ఆ డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.

బలమైన ప్రతిపక్షంతోనే ఆరోగ్యకర ప్రజాస్వామ్యం!

- వచ్చే ఐదేళ్లు కేంద్రంలో మంచి పాలన: రజనీకాంత్
- చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళతానని వెల్లడి



చెన్నై, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలు ఎన్నుకొన్నారని, ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతమని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఢిల్లీకి బయలుదేరిన ఆయన చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఐదేళ్లు కేంద్రంలో ఎలాంటి పాలన ఉంటుందని భావిస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా, మంచి పాలన ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన ఘనతను మోదీ సాధించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తే తప్పకుండా హాజరవుతానని రజనీకాంత్ తెలిపారు.

నవ్య

కుటుంబ కదంబం

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్ ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.




భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.



రామోజీ సేవలు అజరామరం




అక్షర యోధుడు రామోజీరావు స్మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at " Aamoda Press ", Etcherla Village, , Etcherla Mandal, Srikakulam Dist., A.P.,Pin 532410., Tel. No. 08942-281993, Tele./Fax : 08942-281996, Editor : K.Srinivas, RNI No. APTEL/2004/11741, **Managing Director : Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKADURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు !
NVR CINEMA
PASSION STUDIOS
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మీ" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మీ" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి !
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
WRITTEN & DIRECTED BY NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
IN THEATRES JUNE 14TH
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY : NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికిశుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH